


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

గురువారం 4 సెప్టెంబర్ 2025 పేజీలు 10


### గణేష్ నిమజ్జన శోభాయాత్రకు

# కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

## హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) ఈ నెల 6 వ తేదీన వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా హైదరాబాద్ నగరంలో నిర్వహించే నిమజ్జనానికి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ తెలిపారు. బుధవారం హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ , జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్, రాచకొండ సీపీ సుధీర్ బాబు, అదనపు సిపి విక్రమ్ సింగ్ మాన్, హైడ్రా కమిషనర్ ఏ వి రంగనాథ్, హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సిపి జోయల్ డేవిడ్, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన దాసరి, లతో కలిసి బాలాపూర్ గణేష్ నిమజ్జన శోభాయాత్ర జరిగే రూట్ మ్యాప్ ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మిగతా 2లో

### బ్యాడ్మింటన్ అకాడమీని ప్రారంభించిన

### మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్, మేజర్న్యూస్ : మాణిక్ సాయి ఎన్క్లేవ్ కాప్రాలో ఫైర్ ర్యాలీ బ్యాడ్మింటన్ అకాడమీని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బిల్లు ఉభయ సభలలో ఆమోదం హర్షణీయం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ప్రవేశ పెట్టిన బిల్లు ఉభ య సభలలో ఆమోదం పొందడం హర్షనీయ మని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంప ల్లి హన్మంతరావు అన్నారు. బుధవారం గౌతంనగర్ డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ సొసైటీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వ హించిన కృతజ్ఞత సభకు ఆయన ముఖ్య అతిథిగా హజరైనారు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ, గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ తరుపున పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన 6గ్యారెంటీ హామీలను తమ ప్రభు త్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేరుస్తున్నారని తెలిపారు. అదే విధంగా బీసీలకు విద్య,ఉద్యోగ, స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేలా కాంగ్రెస్ ప్రభుత్వం చట్టం చేయడం పట్ల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ వర్గాల వారు ఎనలేని సంతోషం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అసెంబ్లీలో రెండో సారి ప్రవేశ పెట్టిన బీసీ బిల్లుపై అన్ని రాజకీయ పార్టీలను ఒప్పించి ఏకగ్రీవ తీర్మానం చేయడం అభినందనీయ మన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మల్కాజిగిరి నియోజకవర్గం ప్రజలందరి తరపున మైనంపల్లి హన్మంతరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గజ్జెల కాంతం, మల్కాజిగిరి ఇన్ ఛార్జ్ లక్ష్మీకాంత్ రెడ్డి, బి బ్లాక్ అద్యక్షుడు వెంకటేష్ యాదవ్, బి కే శ్రీనివాస్,చంద్రశేఖర్, గౌతంనగర్,మౌలాలి డివిజన్ ల అధ్యక్షులు గ్యార ప్రవీణ్, పోతుల వినోద్ యాదవ్ , మహిళ అధ్యక్షురాలు ఆశ, మిరియాల రాంచందర్, ఎండి షకీల్,ఆగమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం

## చిత్తశుద్ధితో పనిచేస్తుంది : పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. బుధవారం కొండాపూర్, గచ్చిబౌలి డివిజన్ లలో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు, బీటీ రోడ్ల నిర్మాణం పనులకు కార్పొరేటర్లు హమీద్ పటేల్, గంగాధర్ రెడ్డి తో కలిసి పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీ %దీ% బ్లాక్, రాజరాజేశ్వరి నగర్, ఓయూ కాలనీ, కొల్లా లక్జరియా విల్లాస్ నుండి హ్యుందయ్ షోరూమ్ వరకు రూ. 2 కోట్ల 50 లక్షలతో, గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి డైమండ్ హైట్స్, టి ఎన్ జి ఓస్ కాలనీ, నానక్ రామ్ గూడ , జిపిఆర్ఎ క్వార్టర్స్ సమీపంలోని గమన్ హాస్పిటల్ ఎదురు నుండి శిల నిలయం వరకు రూ. 1 కోటి 56 లక్షలతో శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం, నియోజకవర్గంలోని కాలనీల అభివృద్ధే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం పనులు చేపడుతున్నామని అన్నారు. గతంలో సీఎం రేవంత్ రెడ్డి రూ. 1650 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. సీసీ రోడ్ల వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అధికారులకు,కాంట్రాక్టర్ లకు ఎమ్మెల్యే గాంధీ సూచించారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్, గచ్చిబౌలి డివిజన్ల నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన శోభాయాత్రకు

# కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు



**మొదటిపేజీ తరువాయి...**

శోభాయాత్ర మార్గంలో కీలకమైన బాలా పూర్ , చార్మినార్ సర్కిల్, మోజమ్ జాహి మార్కెట్, తెలుగు తల్లి ఫ్లై ఓవర్ ఊరేగింపు మార్గాలను పరిశీలించి విగ్రహాలను తీసుకెళ్లే వాహనాలు, వాటి ఎత్తు ఆధారంగా పోలీస్ కమిషనర్ పలు సూచనలు చేశారు. నెక్లెస్ రోడ్డు పీపుల్స్ ప్లాజా వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. విగ్రహాల ఊరేగింపులు, పోలీసు బందోబస్తు, వ్యర్థాల తొలగింపు, నిరంతర విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ మళ్లింపు, అత్యవసర వైద్యసేవలు తదితర అంశాల పై అధికారులు
తో మార్గమధ్యంలో ఆగుతూ చర్చించారు.

ఈ సందర్భంగా హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సి వి ఆనంద్ మాట్లాడుతూ.... నగరంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతవాతవరణంలో జరిగేలా 30 వేల మంది పోలీస్ సిబ్బంది భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఖైరతాబాద్, బాలాపూర్ విఘ్నేశ్వరుల శోభాయాత్ర సకాలంలో పూర్తి అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ పెట్టామన్నారు.సంబంధిత ప్రభుత్వ శాఖల సమన్వయంతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఏమైనా పెండింగ్ పనులు ఉంటే వెంటనే పూర్తి అయ్యేలా చూస్తామని అన్నారు.

జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ మాట్లాడుతూ.... గ్రేటర్ హైదరాబాద్ నగరంలో 20 ప్రధాన లేక్ లతోపాటు జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 72 కృత్రిమ కొలనులలో నిమజ్జనం కోసం ఏర్పాట్లు చేశామన్నారు. నగరంలోని అన్ని ప్రధాన లేక్ లలో 134 స్థిర క్రేన్ లు, 259 మొబైల్ క్రేన్ లు ఏర్పాటు చేశామన్నారు. 56,187 టెంపరరీ లైట్లు ఏర్పాటు చేశామన్నారు. హైడ్రా, పర్యాటక శాఖ సమన్వయంతో హుస్సేన్ సాగర్ లో 9 బోట్లను, %ఱ=ఖీ% టీం లను, 200 గత ఈతగాళ్లను సిద్ధంగా ఉంచామన్నారు. పోలీసు సహకారంతో 13 కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేశామన్నారు. 303.3 కిలోమీటర్ల మేర ప్రధాన ఊరేగింపు మార్గంలో గణేష్ విగ్రహాల నిమజ్జన ఊరేగింపు సజావుగా జరిగేందుకు 160 గణేష్ యాక్షన్ టీం లను డిప్లాయ్ చేశామన్నారు.

వేడుకల్లో పారిశుద్ధ్యత కు పెద్దపీట వేసేలా 14,486 మంది శానిటేషన్ వర్కర్స్ ను మూడు షిఫ్టులలో రోజుకు 24 గంటలు పని చేస్తున్నారని కమిషనర్ తెలిపారు. ఈ నెల 2 వ తేదీ వరకు వరకూ నగర వ్యాప్తంగా 1,21,905 గణేష్ ప్రతిమల నిమజ్జనం జరిగిందని .... ఈ నెల 6 వ తేదీన సుమారు 50 వేల విగ్రహాలు నిమజ్జనానికి వస్తాయని అంచనా వేస్తున్నట్లు కమిషనర్ ఆర్ వి కర్ణన్ తెలిపారు. ఆ దిశగా అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు.హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన మాట్లాడుతూ... హైదరాబాద్ జిల్లాలో అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో గణేష్ నిమజ్జనం సజావుగా జరిగేలా చూస్తున్నట్లు తెలిపారు.

# మట్టిగణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని రక్షిద్దాం

### నేడు ఈ–టీమ్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : పండగలు, సంప్రదాయాల పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతను కూడా తీసుకోవాల్సిన బాధ్యత ఉందని ఈ–టీమ్ గణేష్ ఉత్సవ కమిటీ వారు పర్యావరణ పరిరక్షణపై అవగాహన ప్రజల్లో కల్పించేందుకు మట్టిని దేవుడుగా చేద్దాం... పూజగా అర్పిద్దాం.. అన్న నినాదంతో పర్యావరణహిత మట్టి విగ్రహాలకు ఆదరణ కల్పించేందుకు ఈ టీమ్ గణేష్ కమిటీ వారు గత కొన్ని సంవత్సరాలుగా మట్టిగణపతిని పూజిస్తున్నారు. ఈ తరుణంలో శ్రీ వివేకానంద నగర్‌లో ఈ–టీమ్ గణేష్ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఈ–టీమ్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 4వ తేది గురువారం మధ్యాహ్నం 12గంటలకు మహా అన్నదాన కార్యక్రమం జరుగుతున్నట్లు ఈ టీమ్ గణేష్ ఉత్సవ కమిటీ తెలిపారు. కావున ఈ యొక్క అన్నదాన కార్యక్రమంలో భక్తులు అందరూ పాల్గొని తీర్థ ప్రసాదములను స్వీకరించి వరసిద్ధి వినాయకుని కృపకు పాత్రులు కాగలరని తెలియజేసారు. సాయంత్రం 7గంటలకు లడ్డూ వేలం పాట, అనంతరం మహాగణపతిని ఊరేగింపుగా తీసుకుని వెల్లి శ్రీ ప్రసన్నాంజనేయ దేవస్థాన ప్రాంగణంలో (శ్రీ వివేకానంద నగర్) నెలకొల్పిన ప్రత్యేక కొలను యందు నిమజ్జనం చేస్తున్నట్లు ఈ టీమ్ ఉత్సవ కమిటీ తెలియజేసారు.



# అమెరికాలో ఘనంగా మున్నూరు కాపు సభలు

### గాయత్రి రజనీకాంత్ కు సేవా పురస్కారం




అమీర్ పేట,మేజర్ న్యూస్:ప్రపంచవ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపులను ఒకే వేదికపైకి తీసుకురావాలనే లక్ష్యంతో గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ అమెరికాలోని వర్జీనియాలో రెండు రోజుల పాటు మహాసభలను ఘనంగా నిర్వహించింది.ఈ కార్యక్రమానికి తెలుగు రాష్ట్రాల నుంచి పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు, సెలబ్రిటీలు హాజరయ్యారు.వేడుకల్లో భాగంగా ప్రముఖ విద్యావేత్త, టెక్నాలజీ నిపుణురాలు గాయత్రి రజనీకాంత్ కు అత్యుత్తమ సామాజిక సేవా పురస్కారం అందజేశారు.హైదరాబాద్‌లో డిగ్రీ చదివి, విదేశాల్లో మాస్టర్స్ పూర్తి చేసిన ఆమె 2010లో అమెరికాలో ఉంటున్న భారతీయుల కోసం వేదిక్ మ్యాథ్స్ ను స్థాపించారు.15 ఏళ్లుగా క్లిష్టమైన గణిత సమస్యలకు సులభమైన పరిష్కారాలను అందిస్తూ ఆమె సంస్థ ఎంతోమంది విద్యార్థులకు, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేవారికి సహాయం చేశారు.2,600 మందికి పైగా విద్యార్థులకు సేవలు అందించినందుకు ఆమెను ఈ పురస్కారంతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ వ్యవస్థాపక సభ్యుడు, మహాసభల కన్వీనర్ రజనీకాంత్ సంఘని మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపులను ఏకం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.తెలుగువారు ఐకమత్యంతో ఉండాలని, తమ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవాలని ఆయన కోరారు.అసోసియేషన్ అధ్యక్షుడు వెంకట్ పెద్ది మహాసభలకు హాజరైన అతిథులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మహాసభల్లో 2026కు సంబంధించిన కొత్త కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేసి,సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన డోనర్లను,వాలంటీర్లను నిర్వాహకులు ప్రత్యేకంగా అభినందించారు.

### ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గణేష్ నిమజ్జనం చేయాలి : కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా గణేష్ నిమజ్జనం ఏర్పాటు చేయాలని కమిటీ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు. బుధవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని మల్లన్న గుడి, జర్నలిస్ట్ కాలనీ, బండారి లేఔట్, ఇంద్రన్న కాలనీ, రాజీవ్ గృహకల్ప, పలుచోట్ల వినాయకుని మండపాలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలలో పాల్గొని, భక్తులకు అన్న వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిదేవుడైన గణనాథుడి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కష్టార్జితంతో కొన్నాం

### కబ్జా దారులం కాదు? - డాక్టర్ సదానందం, రాజేంద్రప్రసాద్..




సోమాజిగూడ/ మేజర్ న్యూస్: తాము కష్టార్జితంతో కొన్న ప్లాట్లను తమకు దక్కకుండా చేయడం అన్యాయమని సియేట్ మారుతి హిల్స్ కాలనీ బాధితులు ఆవేదన వ్యక్తంచేశారు. బుధవారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో సియేట్ కాలనీ నివాసితులు డాక్టర్ సదానందం, ఓరుగంటి రాజేంద్రప్రసాద్, నాగేందర్ కుమార్, ప్రభకర్ మీడియాతో మాట్లాడారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం, గుట్టల బేగంపేటలోని సర్వేనం.12,13లో సియేట్ మారుతి హిల్స్ కాలనీ నివాసితుల పాట్లు ఉన్నాయని తెలిపారు. అయితే, తమ పాట్లు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్పల్లి మండలం, అల్లాపూర్ గ్రామం సర్వే నం.30లోని సున్నం చెరువులో ఉన్నాయంటూ పేర్కొనడం అన్యాయమన్నారు. వేర్వేరు ప్రాంతాలైనా తమ ప్లాట్లు ఎఫ్ టీ ఎల్ ఎలా ఉంటాయని ప్రశ్నించారు. ఎఫ్ టీ ఎల్ ల్లో ఉన్నాయంటూ హైడ్రా ప్లాట్లను రోడ్లను కూలగో డు తున్నదని పేర్కొన్నారు. రెండు దశబ్దాల క్రితం తాము ప్లాట్లు కొన్నప్పుడు ఇక్కడ ఎలాంటి ఎఫ్ టీ ఎల్ కానీ, బఫర్ జోన్ కానీ లేదని స్పష్టంచేశారు. ఈ ప్లాట్లు ఎఫ్ టీ ఎల్ లో లేవని స్థానిక ఎంఎల్ఏ ఆరికె పూడి గాంధీ హైడ్రా అధికారులకు సూచించినా పట్టించుకోవడం లేదన్నారు. తమ ప్లాట్ల పై ఈ ఏడాది ఆగస్టు 20న హైకోర్టుకూడా మధ్యంతర ఉత్తర్వులిచ్చినా , ఖాతరు చేయడం లేదన్నారు. తమ ప్లాట్ల రిజిస్టర్ అయిన ఒరిజినల్ డాక్యుమెంట్ లు తమ దగ్గర ఉన్నాయని స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని తమప్లాట్లు తమకు దక్కేలా ఆధికారులను ఆదేశించాలని వారు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సిఐటి కాలనీ బాధితులు డాక్టర్ సాంబశివరావు, కుదూస్, కృష్ణమూర్తి ఎస్ జె ఎస్ సి తదితరలు పాల్గొన్నారు.



రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నేత నందికంటి శ్రీధర్ జన్మదినం సందర్భంగా మంగళవారం రాత్రి పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆయన నివాసంలో కలిసి పూలబొకే, శాలువాతో సన్మానించి, కేక్ తినిపించి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వాసగోని శ్రీనివాస్ గౌడ్, కేశెట్టి రాములు, వంశీ ముదిరాజ్, కిరణ్ గౌడ్, నాగరాజు రాందాసు, మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.–మల్కాజిగిరి, మేజర్ న్యూస్

# జూబ్లీహిల్స్ పరిధిలో పర్యటించిన ఎండీ



- ఏళ్లనాటి సీవరేజ్ పైప్ లైన్ల వల్ల సీవరేజ్ ఇబ్బందులు
- మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారానికి చర్యలు
- డీ- సిల్టింగ్ పనులు పరిశీలన





హైదరాబాద్ మేజర్ (సిటీ ప్రతినిధి): జలమండలి ఓ అండ్ ఎం డివిజన్-6 పరిధి.. జూబ్లీ హిల్స్ పరిధిలోని వెంకటగిరి, కృష్ణ నగర్ కాలనీ, శ్రీనగర్ కాలనీలలోని పలు సమస్యాత్మకమైన ప్రాంతాలను ఎండీ అశోక్ రెడ్డి పరిశీలించారు. మొదటగా వెంకటగిరి ప్రాంతంలో వర్షం పడ్డప్పుడు అవుట్ లెట్ సరిగ్గా లేని కారణంగా వర్షం నీరు కాలనీలో నిలిచి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని.. దీంతో జలమండలి ఇటీవల వర్షాల తరువాత డీ-సిల్టింగ్ పనులు చేపట్టింది. ఈ నేపథ్యంలో జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ఈ ప్రాంతంలో పర్యటించి డీ-సిల్టింగ్ పనులు పరిశీలించారు. ఏళ్లనాటి సీవరేజ్ లైన్లు, రోడ్డుకింద పూడుకుపోయినట్టు, దీంతో మట్టి, చెత్త చేరి సీవరేజ్ సాఫీగా చేరకుండా.. వీధుల్లో ఓవర్ ఫ్లో అవుతున్నట్టు అధికారులు ఎండీకి వివరించారు. దీంతో ఈ ప్రాంతంలో సీవరేజ్ లైన్లను డీ-సిల్టింగ్ చేసి తాత్కాలికంగా సమస్యలని పరిష్కరించాలని ఎండీ అధికారులను ఆదేశించారు. శాశ్వత పరిష్కారంగా మ్యాన్ హోళ్లను రోడ్డుకు సమాంతరంగా పునర్నిర్మాణం చేయాలని అధికారులకు సూచించారు. ఈ ప్రాంతంలో సర్వే నిర్వహించి సీవరేజ్ మాస్టర్ ప్లాన్ ను రూపొందించాలని సూచించారు. అలాగే, జీహెచ్ఎంసీ సంబంధించిన వాననీటి కాలువలో సీవరేజ్ నీరు చేరకుండా ప్రత్యేక సీవరేజ్ పైప్ లైన్లను నిర్మాణం చేపట్టాలని ఈ సందర్భంగా ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

అలాగే, జీహెచ్ఎంసీ వాననీటి కాలువలో డీ-సిల్టింగ్ పనులు చేపడితే ఈ సమస్య కొంతమేరకు తీరుతుందని.. ఆ పనులు వెంటనే చేపట్టాలని స్థానిక జీహెచ్ఎంసీ డీసీకి సూచించారు. జలమండలి, జీహెచ్ఎంసీ శాఖల అధికారులు సమస్య పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలనీ ఈ సందర్భంగా ఎండీ కోరారు.

అనంతరం కృష్ణానగర్ కాలనీ ఏ, బీ బ్లాక్, లేబర్ అడ్డా ప్రాంతాలు, రహదారులలో మురుగుపారే ప్రాంతాల్లో పర్యటించి శాశ్వత పరిష్కారం కోసం ప్రతిపాదనలను రూపొందించి, తాత్కాలికంగా సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఎండీ సూచించారు.

రహదారులపై ఉన్న తాగునీటి వాల్వ్ చాంబర్లు కొన్ని ప్రాంతాల్లో ధ్వంసమైన విషయం ఈ పర్యటనలో ఎండీ గుర్తించారు. వెంటనే చాంబర్లలో నీరు చేరితే కలుషిత నీరు సరఫరా అయ్యే అవకాశం ఉన్నందున, వెంటనే అలాంటి తాగునీటి వాల్వ్ చాంబర్లు గుర్తించి రోడ్డుకు సమాంతరంగా నిర్మించాలని ఏఎంఎస్ ఏజెన్సీని ఆదేశించారు. తాగునీటి వాల్వ్ చాంబర్ల వద్ద లీకేజీని అరికట్టి కలుషిత నీరు సరఫరా కాకుండా నిరోధించాలని అన్నారు. కలుషిత నీరు సరఫరా విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇదే ప్రాంతంలో పర్యటించిన ఎండీ.. అక్కడ నిరుపయోగంగా ఉన్న చేతి పంపును గుర్తించి, దాన్ని స్పెషల్ డ్రైవ్ లో ఇంజెక్షన్ బోర్ వెల్ గా మార్చాలని ఆదేశించారు. ఇంజెక్షన్ బోర్ వెల్ గా మార్చడానికి ఇలాంటి నిరుపయోగంగా ఉన్న మరిన్ని బోర్ వెల్ లను గుర్తించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీజీఎం ప్రభు, జీఎం ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గణనాథులను దర్శించిన కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఓల్డ్ మల్కాజిగిరి రామాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడుని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ దర్శించుకుని ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఆయన వసంత పురి కాలనీలో గణనాథుడిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఆయనను శాలువాతో సన్మానించారు.

## లంబోదరుడికి ఎమ్మెల్యే గాంధీ ఘనంగా పూజలు



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : వినాయక చవితి నవరాత్రి వేడుకల్లో భాగంగా బుధవారం శేరిలింగంపల్లిలోని పలు డివిజన్ లలో మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్,కొండాపూర్ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలిసి ,గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని డైమండ్ హైట్స్ లో కాలనీ అసోసియేషన్ సభ్యులు,కాలనీ వాసులు ఏర్పాటు చేసిన గణేష్ మండపాలలో ఎమ్మెల్యే గాంధీ కాలనీ వాసులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఆహ్వానం



కేంద్ర వ్యవసాయ శాఖామంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ను బండారు దత్తాత్రేయ మాజీ గవర్నర్ ఢిల్లీలో మంత్రి కార్యాలయంలో కల్సారు. విజయదశమిని పురస్కరించుకుని వచ్చేనెల అక్టోబర్ 3న నగరంలో నిర్వహించే అలాయ్ బలై కార్యక్రమానికి రావాల్సింగా ఆహ్వానం పలికారు. -ముషీరాబాద్,మేజర్‌న్యూస్

# కేర్ హాస్పిటల్స్‌లో ఉచిత కార్డియాక్ కన్సల్టేషన్‌లు

**సీఎం రేవంత్ రెడ్డి ప్రైవేట్ వైద్యులు సమాజానికి సేవను అంకితం చేయాలని ఇచ్చిన పిలుపు, నుండి ప్రేరణ పొందిన కార్యక్రమం**



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ముందస్తు రోగ నిర్ధారణ, ఆరోగ్య సమస్యల నివారణ, అందరికీ చేరువైన వైద్య సేవల కోసం కేర్ హాస్పిటల్స్ మలక్‌పేట్ ఒక కొత్త అడుగు వేసింది. ప్రతి గురువారం ఉచిత ఆర్థోపెడిక్ నిపుణుల కన్సల్టేషన్‌లు, అలాగే ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు ఉచిత కార్డియాలజీ కన్సల్టేషన్‌లు అందుబాటులో ఉంచినట్టు ఆసుపత్రి ప్రకటించింది. గుండె, ఎముకల సమస్యలతో బాధపడుతున్న రోగులకు ముందస్తు వైద్య సలహాలు,నివారణ చికిత్స, రెండవ అభిప్రాయం వంటి సేవలు అందించడానికి ఈ కార్యక్రమం ప్రారంభమైంది. మలక్‌పేట కేర్ హాస్పిటల్స్‌లో కార్డియాలజీ, ఆర్థోపెడిక్స్ సీనియర్ నిపుణులు రోగులను ప్రత్యక్షంగా సంప్రదించి, వారికి సరైన సమాచారం, మార్గదర్శకత్వం ఇవ్వడం ద్వారా ఆరోగ్యంపై సరైన నిర్ణయాలు తీసుకోవడానికి సహాయం చేస్తారు. ఈ సందర్భంగా మలక్‌పేట కేర్ హాస్పిటల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ ఎడ్లా మాట్లాడుతూ, "కేర్ హాస్పిటల్స్‌లో మా ప్రాధాన్యత ఎప్పటికీ రోగి-కేంద్రీకృత సేవలే. ఈ కొత్త కార్యక్రమం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు గుండె, ఎముకల ఆరోగ్యంపై ప్రత్యేక వైద్యం అందించాలన్నదే మా ఉద్దేశ్యం. ముందుగానే వ్యాధి గుర్తించి,సకాలంలో చికిత్స చేస్తే ప్రాణాలను కాపాడొచ్చు.ఈ ప్రయత్నం ద్వారా మేము సేవలందిస్తున్న సమాజంతో మా బంధం మరింత బలపడుతుందని తెలిపారు.రోగి మొదటి సారి డాక్టర్‌ను సంప్రదించినా, రెండో అభిప్రాయం కోసం వచ్చినా, వారి ఆరోగ్య ప్రయాణంలో ప్రతి దశలో కేర్ హాస్పిటల్స్ తోడుగా ఉంటుందని మేము నమ్మకంగా చెప్పగలం" అని ఆయన అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల వైద్యులు ప్రతి సంవత్సరం ఒక నెలపాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలందించాలని పిలుపునిచ్చారు. ఈ ఆలోచనకు అనుగుణంగా, మలక్‌పేట కేర్ హాస్పిటల్స్ ప్రతి గురువారం ఉచిత ఆర్థోపెడిక్ కన్సల్టేషన్‌లు, ప్రతి శుక్రవారం ఉచిత కార్డియాక్ కన్సల్టేషన్‌లను ప్రారంభించింది. వెనుకబడిన వర్గాలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలనే తమ కట్టుబాటును ఈ కార్యక్రమం మరోసారి స్పష్టం చేస్తోంది. ఈ ఉచిత సంప్రదింపులు అన్ని రకాల ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి అందుబాటులో ఉన్నాయి. ఛాతీ నొప్పి, ఊపిరి బిగుసుకుపోవడం, గుండె దడ, అధిక రక్తపోటు, తల తిరగడం, పాదాలలో వాపు లేదా కుటుంబం లో గుండె జబ్బుల చరిత్ర ఉన్నవారు శుక్రవారం గుండె వైద్యులను సంప్రదించవచ్చు. అలాగే, కీళ్ల నొప్పులు, వెన్నునొప్పి ,మోకాళ్లు%-%తుంటి కఠినత, ఆర్థరైటిస్, ఎముక పగుళ్లు,క్రీడా గాయాలు లేదా నడవడం లో%-%రోజువారీ పనుల్లో ఇబ్బందులు ఉన్నవారు గురువారం ఆర్థోపెడిక్ నిపుణుల వద్ద ఉచిత సంప్రదింపులు పొందవచ్చు. మరింత సమాచారం, రిజిస్ట్రేషన్ అపాయింట్‌మెంట్ కొరకు 040-6165 6565 లో సంప్రదించండి

## తల్లి కనపడటం లేదని కూతురు ఫిర్యాదు



జవహర్ నగర్, మేజర్ న్యూస్: రాత్రి సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ వృద్ధురాలు అదృశ్యమైంది. ఈఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ సైదయ్య కథనం ప్రకారం...కాప్ర మండలం జమ్మిగడ్డ మారుతినగర్‌లోని ముత్యాలమ్మ దేవాలయం సమీపంలో నివసిస్తున్న బల్ల మణెమ్మ (37) మంగళవారం రాత్రి 8 గంటల సమయంలో 30 నిమిషాల్లో తిరిగి వస్తానని కూతురు బల్ల అనితకు చెప్పి వెళ్లింది. కూతురు 11 గంటలకు నిద్ర నుంచి లేచి తన తల్లి ఎక్కడ ఉందని చూడగా కనిపించలేదు. అర్ధరాత్రి అయిన ఇంటికి రాకపోవడంతో చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో వెతికారు. అయిన ఫలితంలేకపోయింది. దీంతో జవహర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో కూతురు బల్ల అనిత ఫిర్యాదు చేశారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE PRL.SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT::L.B.NAGAR
O.S.No. 1886 OF 2018

BETWEEN:-
Ch.Saidulu & another ... Plaintiff
AND
Pulagam Venkata Satyanarayana Reddy & 12 others ...Defendants

1.Yeruva Chinnap Reddy, S/o Y. Mar Reddy, (Defendant No.8) aged about 47 years, Occ: Business, R/o Mariyapuram Village, Narasapuram Post, Cheryal Tq, Narmita Mandal, Warangal District. 2. Gollamari Raimanu Reddy, S/o Chinnapu Reddy, (Defendant No. I0) aged about 56 years, Occ: Agriculture, R/o H.No. 15-21-106, Balaji Nagar, Kukatpally, Hyderabad.

It is informed to you that the plaintiffs have instituted the above suit seeking for the relief of declaration of title and recovery of possession, declaration of title and perpetual injunction & declaration of certain documents as null and void and not binding on them and you are Defendant No.8 &10 respectively in the above suit. But, summons have not been served on you in the above suit and as such as per the directions of the above said Hon'ble Court you both are hereby intimated that please attend the above suit on 18.9.2025 by 10.30 a.m., before the above said Hon'ble Court either in person or through your counsel duly instructed by you. Otherwise, the proceedings will be heard exparte.

// BY THE ORDER OF THE COURT//
GAJJALA VENKATA REDDY
ADVOCATE, Chamber of Lawyers' Collective
Plot No. 34/13, H.No.11-13-806, Road No.2, GREEN HILLS Colony, Kothapet, Hyd.-500102.
Mobile:9989286688.

# 18న బాచుపల్లి ప్లాట్లకు ఈ వేలం - ప్రీ బీడ్ సమావేశానికి ప్రజల నుండి విశేష స్పందన






హైదరాబాద్ మెజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (%ఎవీణూ%) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 18న బాచుపల్లిలోని 70 ప్లాట్ల ఈ-వేలానికి ముందు ప్రీ-బిడ్ మీటింగ్ ఈ రోజు, అంటే బుధవారం మధ్యాహ్నం 12:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు బాచుపల్లి లేఅవుట్ ప్రాంగణంలో నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఎస్టేట్ మేనేజ్‌మెంట్ యూనిట్ డిప్యూటీ తహసీల్దార్ శ్రీ శ్రీకాంత్ రెడ్డి వేలంపాట ప్రక్రియను సవివరంగా వివరించారు. ఎం ఎస్ టి సి ప్రతినిధులు ఈ-వేలంపాట విధానం గురించి ప్రెజెంటేషన్ ఇచ్చారు. అలాగే, కెపిఎంజి ప్రతినిధులు ఈ ప్రాంతంలోని వ్యూహాత్మక ప్రాధాన్యతలు మరియు భవిష్యత్ అభివృద్ధి అవకాశాలపై ప్రత్యేకంగా ప్రెజెంటేషన్ ఇచ్చారు. సమావేశంలో పాల్గొన్న వారి నుండి వచ్చిన సందేహాలకు హెచ్‌ఎండిఏ మరియు ఎంఎస్టి సి అధికారులు సమగ్ర సమాధానాలు ఇచ్చారు. ఈ సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు హెచ్‌ఎండిఏ అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ సమావేశంలో హెచ్‌ఎండిఏ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీనివాస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సత్య ప్రసాద్, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ కె. శ్రీకాంత్ రెడ్డి, ప్లానింగ్ మరియు ఇంజినీరింగ్ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ ప్రీ-బిడ్ మీటింగ్ విజయవంతంగా ముగిసింది మరియు ప్రజల నుండి విశేష స్పందన లభించింది.

# శేరిలింగంపల్లి మండల్ రికగ్నైజ్డ్ ప్రైవేట్ స్కూల్స్ ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు

## పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



మాదాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హైటెక్స్ సరస్వతి ఆవధాన పీఠం ఆవరణలో శేరిలింగంపల్లి మండల్ రికగ్నైజ్డ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సిల్వర్ జూబ్లీ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి మహా అద్భుతమైనదని ఎంతో అదృష్టం ఉంటేనే ఆ వృత్తి పొందడం సాధ్యమని ఉపాధ్యాయ వృత్తిలోని వారందరూ భగవత్ స్వరూపులని విద్య లేనివాడు వింత పశువు అని పెద్దలు చెప్పినట్లుగా ఆ విద్యను బోధించి జ్ఞానవంతులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తూ వారందరికీ వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ సిల్వర్ జూబ్లీ వేడుకలకు ఆహ్వానించడం అదృష్టంగా భావిస్తూ ఈ అవకాశాన్ని కల్పించిన ప్రతిఒక్కరికి పేరుపేరునా మనస్పూర్తిగా నమస్కారాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మశ్రీ నాగఫణి శర్మ , టీపిసీసీ జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్ , స్టేట్ కమిషన్ ప్రొటెక్షన్ అఫ్ చైల్డ్ రైట్స్ సీత దయాకర్ రెడ్డి , డిసీపి ఉమెన్ %డ% చైల్డ్ సేఫ్టీ వింగ్ సృజన కర్ణం , హైదరాబాద్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ విజయలక్ష్మి, డిఈఓ రంగారెడ్డి జిల్లా సుశీంద్ర రావు ,ఎంఈఓ వెంకటయ్య , బిజ్జం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి , టీఆర్ఎస్ఎంఏ స్టేట్ ప్రెసిడెంట్ ఎస్ఎన్ రెడ్డి , టీఆర్ఎస్ఎంఏ జనరల్ సెక్రటరీ అనిల్ కుమార్ , టీఆర్ఎస్ఎంఏ స్టేట్ ట్రెజరర్ శ్రీకాంత్ రెడ్డి , శేరిలింగంపల్లి మండల్ రికగ్నైజడ్ ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ ఆర్ పవన్ కుమార్, జనరల్ సెక్రెటరీ త్రిమూర్తులు, ట్రెజరర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లో భూగర్భ డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి

- జలమండలి కార్యాలయం వద్ద కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ధర్నా
- సాగర్ రహదారి సాగర్ కాంప్లెక్స్ కల్వర్టు వద్ద బైఠాయించిన కార్పోరేటర్, బిజెపి శ్రేణులు, కాలనీ వాసులు





వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాగర్ కాంప్లెక్స్ నుంచి హరిహరపురం కాలనీ వరకు అడవి మార్గం నుంచి వెళ్తున్న భూగర్భ డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తు సాగర్ కాంప్లెక్స్ ప్రాంతంలోని జాతీయరహదారిపై కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరిగింది. కాలనీలో తీవ్రంగా ఉన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించడంలో అధికారులు మీన మేషాలు లెక్కిస్తున్నారంటు ఆగ్రహం వ్యక్తం చేసిన కార్పోరేటర్ లచ్చిరెడ్డి, బిజెపి శ్రేణులు, కాలనీల వాసులు జాతీయ రహదారిపై బైఠాయించారు. ట్రాఫిక్ జామ్ కావడంతో విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలికి చేరుకొని రహదారిపై రస్తారోకో వద్దంటు కోరారు. దీంతో కార్పోరేటర్‌తో పాటు బిజెపి నాయకులు వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, సామ రంగారెడ్డి, బిజెపి శ్రేణులు, కాలనీల వాసులు జలమండలి కార్యాలయంలో బైఠాయించి నిరసన తెలిపారు. కాలనీల వాసులకు తీవ్ర ఇబ్బందిగా మారిన డ్రైనేజీ సమస్యను తక్షణమే పరిష్కరించాలని లేని పక్షంలో ప్రత్యక్ష ఆంధోళన కార్యక్రమం చేపడతామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు సామ రంగారెడ్డి, కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ బెట్టింగ్ గ్యాంగ్‌ను పట్టుకున్న సౌత్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఎస్.ఆర్.పోలీస్ స్టేషన్ పరిధిలో ఆన్‌లైన్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న వారిపై కమీషనర్ ఆఫ్ టాస్క్‌ఫోర్స్‌సౌత్ జోన్ టాస్క్ ఫోర్స్ టీమ్ సోమవారం దాడులు నిర్వహించి ఏనిమిది నిందితులను పట్టుకుని,వారివద్దనుంచి రూ.29,81,000ల నగదును స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....జి. వినయ్‌కుమార్ (23),ఎన్.సాయి వర్ధన్‌గౌడ్ (22),డి. రాహుల్ (23),డి. జశ్వంత్ తేజా (22),జోడ వేణుగోపాల్ (31),కోలా రాం (23),వెల్పుల ఆకాష్,డి.ప్రణయ్ (22),రాజేష్ (పరారీ),ఆస్లాం (పరారీ)లుకల్సి ఆన్‌లైన్ బెట్టింగ్‌ను రహస్యంగా నిర్వహిస్తున్నట్లు తమ పోలీసులకు విశ్వాసనీయమైన సమాచారం లభించడంతో తమ పోలీసులు ఎస్.ఆర్.నగర్ పోలీసులతోకల్సి నాగార్జున స్కూల్ ప్రాంతంలో నిందితులు ఆన్‌లైన్ బెట్టింగ్‌కు పాల్పడుతుండగా,దాడులు నిర్వహించి,ఏనిమిది మంది నిందితులను పట్టుకుని,వారివద్దనుంచి 18 సెల్‌ఫోన్స్లు,3 బ్యాంక్ పాస్‌బుక్కులు,13 ఏటిఎం.కార్డులు,రూ.29,81,000ల నగదును స్వాధీనం చేసుకున్నామని,మరో ఇద్దరు పరారీలో ఉన్నారని,వీరందరిని ఎస్.ఆర్.నగర్ పోలీసులకు అప్పగించినట్లు అదనపు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో ఇన్స్పెక్టర్ ఎస్. రాఘవేంద్ర,ఎస్.ఐ.లు మహ్మద్ సమీజ్ జమా,ఎం. మహేష్, ఎన్. నవీన్,ఎస్.ఆర్.నగర్ పోలీసులు పాల్గొన్నారు.

# నిమజ్జనోత్సవాన్ని ప్రశాంతంగా జరుపుకోండి

## కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి





మల్కాజిగిరి, మేజర్ న్యూస్:గణనాథుల విగ్రహాల నిమజ్జనోత్సవాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. మంగళవారం రాత్రి వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని వినాయక్ నగర్, చంద్రగిరి కాలనీ, వినోభా నగర్,ఈస్ట్ ఆనంద్ బాగ్, జెకే కాలనీ, సంతోషిమానగర్, ఎన్ బీ హెచ్ కాలనీ, శివానగర్ ఫేస్ 2, ధీన్ దయాళ్ నగర్, ఎన్ బీ హెచ్, ఓల్డ్ మల్కాజిగిరి తదితర ప్రాంతాలలో వివిధ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో ఏర్పా టు చేసిన గణనాథుల మండపాలను కార్పొ రేటర్ రాజ్యలక్ష్మి, బీజేపీ సీనియర్ నాయకు రాలు, హైదరాబాద్ కంటెస్టెడ్ ఎంపీ మాధవీ లత, డివిజన్ బీజేపీ నాయకులతో కలసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలో పాల్గొని విఘ్నేశ్వరుడి ఆశీ స్సులు తీసుకున్నారు. నిర్వాహకులు, ఆహు తులను శాలువాలతో ఘనంగా సన్మానించా రు. అనంతరం ఆమె బండచెరువును సంద ర్శించి వినాయక విగ్రహాల నిమజ్జన ఏర్పాట్ల ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొమ్మాటి సంతోష్ కుమార్, వినాయక్ నగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు ఓం ప్రకాష్ పాల్గొన్నారు.

# 'ఫ్యూచర్ టీచర్' బాలల సందడి!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :డా.రేవతీప్రసాద్ ఆధ్వర్యంలో బాలలు గణేష్ ఆలయంలో (సికింద్రాబాద్)సంప్రదాయ నృత్యప్రదర్శనతో భక్తిని ప్రదర్శించారు. రియా, శరణ్య,అక్షర, అక్షిత,శ్రేష్ట,అనిక, ఇర్రా, శాన్వి, తనుశ్రీ, శ్రీతన్వి,ఆర్య..బాలలు ప్రదర్శించిన నృత్యాలు సమ్మోహనంగా సాగాయి.



హస్తినాపురం డివిజన్ శ్రీ వేంకటేశ్వర కాలనీ లో సాయి బాబా ఆలయ ప్రాంగణం లో కొలువు తీరిన గణనాధుని పూజ కార్యక్రమంలో పాల్గొన్న డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దెందీ శశిధర్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు దెంధీ వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, ఆలయ చైర్మన్ లోకసాని శేఖర్ రెడ్డి, వనం అరవింద్,.సత్యనారాయణ, గోపి రెడ్డి తదితరులు పాల్గొనారు.
కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్

# ఆకట్టుకున్న కృష్ణం తవపాద శరణం నృత్య రూపక ప్రదర్శన

## పద్మశ్రీ శోవన నారాయణకు మీనాక్షి అమ్మ పురస్కారాన్ని అందజేసిన ఎల్ వీ సుబ్రహ్మణ్యం




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 3 : శ్రీ సాయి నటరాజ అకాడమీ ఆఫ్ కూచిపూడి డాన్స్ గురు కళాశ్రీ ప్రొఫెసర్ పి. రమాదేవి ఆధ్వర్యంలో బహుళ భాషా సమర్పణలో కృష్ణం తవపాద శరణం నృత్య రూపక ప్రదర్శన రవీంద్ర భారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎల్ వి సుబ్రహ్మణ్యం, కోట్ల హనుమంతరావు, ప్రముఖ నాట్య గురువులు కళా కృష్ణ, భాగవతుల సేతురామ్, డాక్టర్ ఎస్ పి భారతి తదితరులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రమాదేవి తన మనవడు వ్యోమ్ సందీప్, మనవరాలు శాస్త్ర సందీప్ తో కలిసి కృష్ణుని ప్రార్థన ప్రదర్శించిన అంశం ఎంతో అద్భుతంగా ప్రదర్శించారని తెలిపారు. శ్రీకృష్ణుడు ఏ విధంగా కాపాడుతాడు.. కృష్ణునిన్ని యశోదమ్మ ఎలా పరీక్షిస్తుంది, యశోదమ్మకు కలిగిన గొప్ప దృశ్యం లాంటి అద్భుతమైన చరిత్రను తన ప్రదర్శనలు ద్వారా తెలియజేశారని పేర్కొన్నారు. రమాదేవి మాతృమూర్తి మీనాక్షి అమ్మ వారిని స్మరించుకుంటూ తన తల్లి పేరిట ప్రతి ఏటా




పురస్కారాలు ప్రధానం చేయడం అభి నంద నీయమన్నారు. అనంతరం పద్మశ్రీ శోవన నారా యణకు పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా తన తల్లి పేరిట ప్రముఖులకు అవార్డులను అందజేస్తున్నట్లు వివరించారు. 2025 అవార్డును పద్మశ్రీ శోవన నారాయణకు పురస్కారాన్ని అందజేసినట్లు తెలిపారు.

# నిమజ్జన ఊరేగింపుకు ఇబ్బందులు రాకుండా రోడ్ ప్యాచ్ వర్క్స్ చేయాలి : కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: నిమజ్జనం సందర్భంగా ఊరేగింపులో పాల్గొనే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా మల్కా జిగిరి డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీలలో గుంతలు పడిన రహదారుల మర మ్మత్తు పనులు త్వరగా పూర్తి చేయాలని స్థానిక కార్పొరేటర్ శ్రవణ్ సూచించారు. వినా యక విగ్రహాల నిమజ్జనాన్ని పురస్కరించుకు ని బుధవారం ఆయన, ఇంజనీరింగ్ అధికా రులతో కలిసి మల్కాజిగిరి డివిజన్ పరిధి లోని పలు ప్రాంతాల్లో వేస్తున్న రోడ్డు ప్యాచ్ వర్క్ పనులను పరిశీలించారు. ఈ సందర్భం గా కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ, త్వరలో వినాయక విగ్రహాలు నిమజ్జనానికి తరలనుం డటంతో ఆయా మార్గాలలో వెళ్ళే రహదారు లను మరమ్మత్తు చేయాలన్నారు. రోడ్లపై ఎటువంటి గుంతలు లేకుండా చూసుకోవాల ని ఆయన అధికారులకు సూచించారు. ఈ పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించా లన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ లక్ష్మణ్, డిఈ మహేష్, ఏఈ నవీన్, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర్ నగర్ 35 బ్లాక్ గణపతి మండపం వద్ద ఘనంగా అన్న ప్రసాద కార్యక్రమం

## మండపం ప్రాంగణంలో మహిళలచే కుంకుమార్చన

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని వెంకటేశ్వర్ నగర్ లోని 35 బ్లాక్ వద్ద కొలువుదీర ఉన్న భారీ గణనాథుని వద్ద బుధవారం అన్న ప్రసాద కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అంతకుముందు స్థానిక మహిళలచే ప్రత్యేకంగా కుంకుమార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో వివేకానంద నగర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాధవరం రంగారావు, గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు, తదితరులు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షులు సిహెచ్ హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి గిన్నె ప్రవీణ్ సాగర్, కోశాధికారి కెపి కిషోర్ల ఆధ్వర్యంలో పూజ కార్యక్రమాలకు హాజరైన వారిని శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు



మంజుల, స్రవంతి, సునీత, ప్రమీల, శ్రీలత, కవిత, రజిని, శివాని, కావ్య, చైతన్య, అనిత, అంజమ్మ, అంబికా శ్రావణి మీనా తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుతంగా వేడుకలు నిర్వహించుకోండి

## – మాజి మేయర్ బొంతు రామ్మోహన్ సూచన – యువతలో భక్తి పెంపొందడం మంచి పరిణామం అని వెల్లడి



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో తగు భద్రత చర్యలు తీసుకోవడంతో పాటు నిమజ్జన వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలని టీపిసిసి ఉపాధ్యక్ష్యులు, నగర మాజి మేయర్ బొంతు రామ్మోహన్ నిర్వహాకులకు సూచించారు. డివిజన్ పరిధిలోని ఆనంద్‌నగర్ కాలనీ తదితర బస్తీలో కొలుదీరిన విఘ్నేశ్వర మండపాల్లో మంగళవారం రాత్రి జరిగిన వేడుకల్లో రామ్మోహన్ ముఖ్యఅతిధిగా పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజల కష్టాలు తెలుసుకొని రాహుల్ గాంధీ సూచనల మేరకు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టో ప్రవేశపెట్టడంతో పాటు ఆఆ సంక్షేమ పథకాలు అమలు పరుచడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిషలు కృషి చేస్తున్నారు. ముఖ్యమంత్రికి అండగా ఉంటు రానున్న ఎన్నికల్లో హస్తం పార్టీ గెలుపుకు కృషి చేయాలని సూచిస్తు గత కొంత కాలంగా ఏ దేవాలయాలు, చర్చ్, మజ్జీద్‌లు చూసినా యువత ఎక్కువగా కనిపిస్తున్నారు. తమతమ ఆచరన అనుసారం యువతలో భక్తి పెంపొదడం మంచి పరిణామం అని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, రాష్ట్ర ఎస్సీసెల్ కోఆర్డినేటర్ రమేష్ నాయక్, నేతలు కాసుల మహేష్ గౌడ్, మండపాల నిర్వహక కమిటీ సభ్యులు ప్రవీన్, నాగరాజు, గోపి, వాసు, అమర్, శివ, రమేష్ , కృష్ణ , సాయి కృష్ణ , సాయి, పవన్, సన్ని, చింటు, ప్రీతం, కోమల్, వెంకట్, రాహుల్ నాయక్, రఘు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# 10న అగర్వాల్ నారీ శక్తి పర్వం

## జయంతి వేడుకలకు కన్వీనర్ గా సీమా జైన్ నియామకం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అగర్వాల్ సమాజ్ తెలంగాణా ప్రతి ఏటా నిర్వహించేలా, ఈ ఏడాది కూడా మహారాజా శ్రీ అగ్రసేన్ మహారాజ్ 5149వ జయంతి మహోత్సవాన్ని ఈనెల 22 న శంషాబాద్ జిల్లా క్లాసిక్ కన్వెన్షన్-3లో ఘనంగా నిర్వహించనున్నారు.దీనికి సంబంధించి అగర్వాల్ సమాజ్ తెలంగాణా వారు శ్రీ అగ్రసేన్ నారీ శక్తి పావ్ మహిళా ఉత్సవాన్ని ఈనెల 10 న సికింద్రాబాద్‌లోని క్లాసిక్ గార్డెన్‌లో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నారు. ఈ ఉత్సవానికి సంబంధించిన ఏర్పాట్లపై బుధవారం రాఘవ రత్న టవర్‌లోని సమాజ్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. అన్ని మహిళా శాఖల పదాధికారిణులు, నరేంద్ర కుమార్ గోయల్ తదితరులుపాల్గొని మహిళా ఉత్సవం గురించి సమగ్రంగా చర్చించి, ఏర్పాట్లను సమీక్షించారు. అగ్రసేన్ జయంతి ప్రధాన సంయోజకురాలు, సంయుక్త మంత్రి డాక్టర్ సీమా జైన్ కార్యక్రమాన్ని సమీక్షించారు. సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా కల్చరల్ కమిటీకి ఋతు అగర్వాల్ ను ఛైర్మన్‌గా, డింపుల్ అగర్వాల్ , రజని అగర్వాల్, ఆర్తి అగర్వాల్, అనూ కేడియాలను వైస్ ఛైర్మన్‌లుగా నియమించారు. డాక్టర్ సీమా జైన్ సమాజ్‌లోని అన్ని శాఖల పదాధికారిణులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఈ మహిళా ఉత్సవంలో ఎక్కువ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా లింగోజిగూడ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలో ఏర్పాటుచేసిన గణేష్ మండపాలను దర్శించుకున్న స్థానిక కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి. అనంతరం గణేష్ ఉత్సవాల కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్

# 7న ఎనిమల్ రైట్స్ మార్చ్‌లో పాల్గొనండి




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : జంతువుల పట్ల వివక్షను అరికట్టాలని కోరుతూ ఈనెల 7న ఎనిమల్ రైట్స్ మార్చ్ బి 2025 ను చేపడుతున్నట్లు వీగన్స్ ఆఫ్ తెలంగాణ సంస్థ సభ్యులు వెల్లడించారు. బుధవారం బషీర్బాగ్ దేశోద్ధారక భవనంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సూరజ్ మాట్లాడారు. శిల్పారామం నుంచి బొటానికల్ గార్డెన్ వరకు సాయంత్రం 3 గంటల నుంచి 5 గంటల వరకు దాదాపు 4 కిలోమీటర్ల వరకు అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీకి దేశవ్యాప్తంగా ఉన్న వీగన్స్ సభ్యులు తరలిరానున్నట్లు తెలిపారు. భూమ్మీద అన్ని జీవరాశులకు జీవించే హక్కు ఉన్నదని అన్నారు. ఈ ర్యాలీలో ఎనిమల్ లవర్స్ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సామాజిక యాక్టివిస్ట్ విశాల్ వంశీ, గాంధీ దర్శన్ ఎగ్జిబిషన్ సెక్రటరీ ప్రొఫెసర్ ప్రసాద్, సౌత్ ఆఫ్రికా ప్రతినిధి బన్నీ బుల తదితరులు పాల్గొని తమ సందేశాలను అందించారు.

# ఘనంగా గాయత్రినగర్ కాలనీ గణనాధుడి నవరాత్రి ఉత్సవాలు

▶▶ మంగళవారం సాయంత్రం అన్నదానం – ప్రత్యేక పూజలు ▶▶ విశేషంగా హాజరైన కాలనీల వాసులు– ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ గాయత్రినగర్ కాలనీలో గణనాధుడి నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా మంగళవారం సాయంత్రం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో బిఎన్‌రెడ్డిన గర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్నరామ్మోహన్‌గౌడ్, డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ అనిల్‌చౌదరి, ఉపాధ్యక్షులు గౌరిశెట్టి మనోజ్, వనస్థలిపురం ఎస్ఐ రవినాయక్, పలు కాలనీల అధ్యక్షులు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నేనావత్ సూర్య నాయక్, ఉపాధ్యక్షులు నరసింహరెడ్డి, జనరల్‌సెక్రటరీ చైతన్యరెడ్డి, ట్రజెజరర్ భరద్వాజ, జాయింట్ సెక్రటరీ గంగాధర్, గణేష్ ఉత్సవ కమిటి అధ్యక్షులు రామ్‌కోటి నాయక్, ఉపాధ్యక్షులు శ్రీకాంత్ నాయక్, జనరల్ సెక్రటరీ మైసయ్య, నాగేందర్, రవినాయక్, రఘు, కేమ జగదీష్, బసయ్య, నవీన్‌చౌదరి, నాగరాజు, చక్రాల రామచందర్, ప్రసాద్, శివరామక్రిష్ణ, మధు, అజిత్, శివకుమార్, నాగరాజుగౌడ్, దేవిసింగ్ నాయక్, ఇంజాపూర్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాజ్‌కుమార్ నాయక్, ఉపాధ్యక్షులు జేత్యానాయక్, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ క్రిక శీలి అధ్యక్షులు రవినాయక్, ఉపాధ్యక్షులు అమర్సన్ నాయక్, వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు పి. కృష్ణ, పాపిరెడ్డికాలనీ అధ్యక్షులు శ్రీ శైలం, గాయత్రినగర్ ఫేస్ – 2 అధ్యక్షులు చందన్‌నాయక్, సౌభాగ్యనగర్ కాలనీ అధ్యక్షులు డా. రామునాయక్, శ్రీనివాస కాలనీ అధ్యక్షులు చిత్రంజన్, గాయత్రినగర్ ఫేస్ –3 అధ్యక్షులు రాజుగౌడ్, జనరల్ సెక్రటరీ శంకర్, గాయత్రినగర్ బ్యాంక్ కాలనీ మాజీ అధ్యక్షురాలు సరస్వతి, తుల్జాభవాని కాలనీ మాజీ అధ్యక్షులు నరేందర్ నాయక్, వాసు, క్రిష్ణయ్య, సోమయ్య, పూజ్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రచురణకర్తల సమస్యలపై పిఐబి హైదరాబాద్ ఆధ్వర్యంలో "వార్తలాప్" వర్క్ షాప్ నిర్వహణ






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ పరిధిలోని పత్రిక సమాచార కార్యాలయం (పిఐబి)హైదరాబాద్ ఆధ్వర్యంలో బుధవారం కవాడిగూడలోని సిజిఓ టవర్స్‌లో ప్రచురణకర్దతు ఏదుర్కొంటున్న సమస్యలపై "వార్తలాప్"పేరుతో క రోజు వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ వర్క్ షాప్‌లో ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (పిఆర్ఐ) యోగేష్ బవేజా మాట్లాడుతూ ప్రెస్ సేవా పోర్టల్‌ను సింగిల్ విండో సోల్యూషన్‌గా ప్రవేశపెట్టినట్లు ఆయన తెలిపారు. ఈ పోర్టల్‌ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఎంతో సులభతరం అవుతుందని, పారదర్శకత పెరుగుతుందని, అనుమతులు వేగవంతం అవుతాయని ప్రచురణకర్తలకు మరింత సౌలభ్యం లభిస్తుందన్నారు. పిఐబి హైదరాబాద్ అదనపు డైరెక్టర్ జనరల్ శృతి పాటిల్ ప్రసంగిస్తూ తెలంగాణలో తొలిసారిగా ఇలాంటి ఇంటరాక్టివ్ సెషన్‌ను నిర్వహించామని, ఇది ప్రచురణకర్తలకు తమ సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం కల్పిస్తుందన్నారు. పిఆర్‌జిఐ సహకారంతో త్వరలో ప్రచురణకర్తలకోసం ప్రత్యేక హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ ప్రెస్ రిజిస్ట్రార్ కొత్త చట్టంపై ప్రత్యేకంగా ప్రజెంటేషన్‌ద్వారా ప్రచురణకర్తలకు అవగాహన కల్పించారు. 2024 మార్చినుంచి రిజిస్ట్రేషన్ పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో జరుగుతుందని, 60 రోజుల్లోగా స్పందన రాకపోతే,దరఖాస్తు డిమ్డ్ ఆప్రూవ్‌గా పరిగణించబడతాయని,ప్రచురణకర్తలు ఏజెంట్లసహాయం తీసుకోకుండా నేరుగా పిఆర్‌జిఐ పోర్టల్‌ను వాడాలని ఆయన సూచించారు. ఎన్.ఐ.సి. అసిస్టెంట్ డైరెక్టర్ గౌరవ్ శర్మ ప్రెస్ పోర్టల్ గురించి లైవ్ డెమోద్వారా వివరించారు. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలనుంచి వచ్చిన ప్రచురణకర్తలు ఈ వర్క్ షాప్‌లో చురుకుగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పి.ఐ.బి. అధికారులు డా. మానస్ కృష్ణ కాంత్,డిప్యూటీ డైరెక్టర్ మీడియా అండ్ కమ్యూనికేషన్ ఆఫీసర్లు గాయత్రి, శివచరణ్‌రెడ్డితోపాటు ఐ.అండ్ పి.ఆర్.అధికారులు,రెండు రాష్ట్రాలనుంచి వచ్చిన ప్రచురణకర్తలు పాల్గొన్నారు.

## వైదేహినగర్ నార్త్ కాలనీలో ఓపెన్ జిమ్ ఏర్పాటుకు పనులు ప్రారంభం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వైదేహినగర్ నార్త్ కాలనీలోని రోడ్ నెంబర్ 12 పార్కులో ఓపెన్ జిమ్ ఏర్పాటుకు బుధవారం పనులు ప్రారంభమయ్యాయి. ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సహాయ సహకారంతో జిహెచ్‌ఎమ్‌సి నిధులతో, జోనల్ కమీషనర్ ఓపెన్ జిమ్ ఏర్పాటుకు కావాల్సిన నిధులను జూన్ 6వ తేదీన మంజూరు చేయించారని, దానికి సంబందించిన కాంట్రాక్టర్ వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల సమక్షంలో వారి సూపర్ వైజర్ విజయ్‌కుమార్ ను పంపించి జిమ్ పరికరాలు ఏర్పాటు చేసే స్థలంలో పనుల ప్రారంభానికి ముగ్గు పోశారని కాలనీ అధ్యక్షులు పోగుల రాంబాబు తెలిపారు. ఓపెన్ జిమ్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయించి, పనులు ప్రారంబించేటట్లు సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి, జిహెచ్‌ఎమ్‌సి జోనల్ కమీషనర్‌కు, ఇంజనీరింగ్ విభాగం, హార్టికల్చర్ విభాగం వారికి, కాంటాక్టర్‌కు, సహకరించిన కటికరెడ్డి అరవింద్‌రెడ్డికి కాలనీ అసోసియేషన్ తరపున పోగుల రాంబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైదేహినగర్ నార్త్ కాలనీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పోగుల రాంబాబు, కార్యదర్శి రాజేందర్‌రెడ్డి, అసోసియేషన్ సభ్యులు నాగరాజు, వేణుగోపాల్, చక్రధర్, వెంకటేష్‌గౌడ్, ఈమని కృష్ణ, పిడివి ప్రసాద్, కోటేశ్వరయ్య, కాలనీ వాసులు నాగేశ్వర్‌రావు, శ్రీహరి వెంకట్రామ్‌రెడ్డి, ప్రసాద్, రాజన్, పార్క్ వ్యూ అపార్ట్‌మెంట్‌లోని కాలనీ సభ్యులు, శంకు రాజేష్,ర పరిమి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాసపురంలో ఆకట్టుకున్న శ్రీ సుబ్రహ్మణ్య కరవాలంబ స్తోత్రం ప్రవచనం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వనస్థలిపురం డివిజన్ పరిదిలోని శ్రీనివాసపురం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రాంగణంలో వనస్థలిపురం భక్త సమాజం వారి సమర్పణలో మంగళవారం రాత్రి అన్నమరాజు ప్రభాకర్‌రావు చే శ్రీ సుబ్రహ్మణ్య కరవాలంబు స్తోత్రం ప్రవచన కార్యక్రమం ఆహుతులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా నిర్వాహకులు ప్రవచన కర్తను శాలువాతో ఘనంగా సత్కరించారు. వినయక నవరాత్రుల సందర్భంగా నిర్వహిస్తున్న ప్రవచనాలకు కాలనీ వాసుల నుంచి మంచి స్పందన వస్తుందని ఈ సందర్భంగా వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సిహెచ్‌విఆర్‌కె మూర్తి తెలిపారు.

# కిడ్నాప్ కేసులో నిందితుడికి జీవిత ఖైదు

▶▶ రూ. 60 వేలు జరిమాన ▶▶ రెండవ కేసులో 7 ఏళ్లు జైలు శిక్ష



జవహర్ నగర్, మేజర్ న్యూస్ః నాలుగేళ్ల బాలికను కిడ్నాప్ చేసిన నిందితుడికి జీవితకాల కఠినగార శిక్షతో పాటు రూ. 60 వేల జరిమాన విధిస్తూ మేడ్చల్ ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ పోక్సో కోర్టు బుదవారం తీర్పు వెల్లడించింది.

కీసర మండలంలోని బండ్లగూడకు చెందిన అభిరాందాస్ అలియాస్ అభి, అబాయ్‌దాస్ (35) 2021లో దమ్మాయిగూడలో ఇంటి నుంచి షాపుకు వెళ్తున్న నాలుగు సంవత్సరాల బాలికను కిడ్నాప్ చేసి చిన్నారిని ఎత్తుకెల్లిపోయాడు. పాప తండ్రి మాడపాటి శ్రాణ్‌కుమార్ జవహర్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కి డ్నాపర్ అభిరాందాస్ నుంచి పాపను కాపాడి అతనిపై కిడ్నాప్ కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. అదేవిధంగా 2021 జులై 9న కిరాణ షాపుకు వెల్లి సిగరెట్ కొనుగోలు చేసి అందిస్తున్న 9 ఏళ్ల బాలికను అసభ్యకరంగా ప్రవర్తించాడు. బాలిక అరుపులు వేయడంతో అక్కడి నుంచి అభిరాందాస్ పారిపోయాడు. దీంతో కుటుంబసభ్యులు ఫిర్యాదు చేయడంతో అతనిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలించారు. కుషాయిగుడ ఏసీపీ శివకుమార్ కేసు నమోదు చేసిన అనంతరం విచారణ, సాక్ష్యాధారల సేకరణ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ఈకేసు విచారించిన జడ్జి బాలిక కిడ్నాప్, మరో బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించిన రెండు నేరాలకుమూడు రకాల శిక్షలను విధాంచారు. కిడ్నాప్‌కు జీవిత కాల కఠిన కారాగార శిక్ష, రూ. 60 వేలు జరిమానా, అసభ్యకరంగా వ్యవరించినందుకు 7 ఏళ్లు జైలు శిక్ష విధించారు.

# తాగునీటి వృథా.. ఇద్దరికి ఫైన్

**ఎవరైనా ఇలా చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరిక చేసిన జలమండలి ఎండి అశోక్ రెడ్డి**



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):జలమండలి సరఫరా చేసే తాగునీటిని ఇతర అవసరాలకు వినియోగించిన ఇద్దరికి అధికారులు జరిమానా విధించారు. ఈ ఘటన బంజారా హిల్స్ లో జరిగింది.జలమండలి ఎండీ అశోక్ రెడ్డి బంజారా హిల్స్ ప్రధాన రహదారిపై వెళుతుండగా... రోడ్ నం. 12 లో నీరు లీకేజి అయినట్టు ఎండీ గమనించి.. స్థానిక మేనేజర్ ను లీకేజికి కారణాలు అరా తియ్యమని ఆదేశించారు.. దీంతో ఓ అండ్ డివిజన్ స్థానిక మేనేజర్ వెళ్లి పరిశీలించారు. అయితే దగ్గరికి వెళ్లి చూస్తే ఒక వ్యక్తి జలమండలి సరఫరా చేసే నీటితో కార్, బైక్ కడిగాడు. ఇదే విషయం ఎండీకి విన్నవించారు.. దీంతో ఎండీ ఆగ్రహం వ్యక్తం చేసి.. తాగునీటిని ఇలా ఇతర అవసరాలకు వినియోగించవద్దని చెప్పారు. అంతే కాకుండా అతనికి నోటీసు అందించి, జరిమానా వెయ్యాలని సంబంధిత మేనేజర్ ను ఆదేశించారు. ఎండీ ఆదేశాల మేరకు ఆ వ్యక్తికి రూ.10000 జరిమానా విధించారు. అలాగే ఆ ప్రాంతంలోనే మరో వ్యక్తి తాగునీటి సంపు నిండి ఓవర్ ఫ్లో అయి దాదాపు ఒక కిలో మీటర్ వరకు తాగునీరు రహదారిపై ప్రవహించింది.. నిర్లక్ష్యంతో నీటిని వృధా చేసినందుకు ఈ వ్యక్తికీ రూ.5000 జరిమానా విధించారు.

జలమండలి సరఫరా చేసే తాగునీరు ఇలా ఇతర అవసరాలకు వినియోగించద్దని ఎండీ విజ్ఞప్తి చేశారు. ఎవరైనా ఇలాంటి పనులు చేస్తే.. తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## హయత్ నగర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కేంద్రంలో అడ్మిషన్ క్యాంపెయిన్



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో నీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్లో అడ్మిషన్స్ పెంచడం కోసం బుధవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బానోత్ ధర్మానాయక్ హాజరై అడ్మిషన్ల పెంపుపై కౌన్సిలర్లకు పలు సూచనలు చేశారు. స్టడీ సెంటర్లో బి బి ఏ, బి ఎల్ ఐ సి, ఈజీ కోర్సులను ప్రవేశపెడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ సురేష్ బాబు, స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ నరసయ్య, కౌన్సిలర్లు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# పీడియాట్రిక్ డెంటల్ సేవలను ప్రారంభించిన మెడికవర్ ఉమెన్, చైల్డ్ హాస్పిటల్స్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: పిల్లల ప్రారంభ నోటి ఆరోగ్యాన్ని కాపాడి, భవిష్యత్తులో దంత సమస్యలను నివారించేందుకు మెడికవర్ ఉమెన్, చైల్డ్ హాస్పిటల్స్ ప్రత్యేక పీడియాట్రిక్ డెంటల్ సేవలను ప్రారంభించింది. ఈ కార్యక్రమం పెరుగుతున్న ఎర్లీ చైల్డ్‌హుడ్ కేరీస్ సమస్యను తగ్గించడమే కాకుండా, జీవితాంతం దంత ఆరోగ్యం కోసం అవగాహన కల్పించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది.కొత్తగా ఏర్పాటు చేసిన ఈ విభాగం శిశువులు, చిన్నపిల్లల కోసం నిరోధక తనిఖీలు, పుచ్చిపోయిన పళ్ళను శుభ్రం చేసి, ఆ పంటిని బాగుచేసే చికిత్స, అలాగే తల్లిదండ్రులకు నోటి పరిశుభ్రత మరియు ఆహార అలవాటులపై శిక్షణ వంటి సమగ్ర సేవలను అందిస్తుంది. గర్భిణీ స్త్రీల దంత ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టడం ఈ కార్యక్రమం యొక్క ప్రత్యేకత. గర్భధారణ సమయంలో చికిత్స చేయని దంత సమస్యలు శిశువులకు హానికరమైన బాక్టీరియా సంక్రమణకు దారితీసి, చిన్న వయస్సులోనే కుహరాల ప్రమాదాన్ని పెంచుతాయి. ఈ నేపథ్యం లో గైనకాలజీ, పీడియాట్రిక్స్, డెంటిస్ట్రీ నిపుణులు సమన్వయంతో పని చేస్తారు.ఈ కార్యక్రమాన్ని డాక్టర్ శరత్ రెడ్డి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మెడికవర్ హాస్పిటల్స్ ఇండియా,డైరెక్టర్, సిటీఓ కాంప్లెక్స్

కరోనరీ ఇంటర్వెన్షన్స్, డైరెక్టర్–తర్వ స్ట్రక్చరల్ హార్ట్ డిసీజెస్‌బీ డైరెక్టర్–కథ ల్యాబ్ ఆవిష్కరించారు .ఆయన మాట్లాడుతూ, "ప్రారంభ దశలోనే నోటి సంరక్షణపై దృష్టి పెట్టడం ద్వారా పిల్లల చిరునవ్వులను మాత్రమే కాదు, వారి మొత్తం ఆరోగ్యాన్ని కాపాడగలుగుతాము. ఈ సేవలు మెడికవర్ నివారణాత్మక ఆరోగ్య సంరక్షణ పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనం," అని పేర్కొన్నారు. డాక్టర్ రవీందర్ రెడ్డి పరిగే మాట్లాడుతూ "నోటి ఆరోగ్యం ఒక చిన్నారి పోషణ, మాటల అభివృద్ధి, ఆత్మవిశ్వాసానికి నేరుగా సంబంధించింది. అందుకే మేము ఈ సేవలను సాధారణ పీడియాట్రిక్ చికిత్సలో భాగం చేశాము, తద్వారా ప్రతి చిన్నారి ఆరోగ్యకరమైన భవిష్యత్తు సాధించగలదు."డాక్టర్ శరత్ (కన్సల్టెంట్ డెంటల్ సర్జన్)మాట్లాడుతూ,తల్లిదండ్రులు నోటి పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉంటే,చాలా సమస్యలను చిన్న వయసు లోనే నివారించవచ్చు.అందుకే మేము ప్రత్యేక చికిత్సలతో పాటు తల్లిదండ్రులకు కూడా మార్గదర్శకత్వం ఇస్తున్నాము."ఈ ప్రారంభంతో మెడికవర్ ఉమెన్, చైల్డ్ హాస్పిటల్స్ గైనకాలజీ, పీడియాట్రిక్స్, నియోనాటాలజీ, డెంటిస్ట్రీ సేవలను ఒకే వేదికపై అందిస్తూ సమగ్ర ఆరోగ్య సంరక్షణలో కొత్త దశను ప్రారంభించింది.

# బిఆర్ఎస్ పార్టీని విమర్శించే నైతిక హక్కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేదు

**బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు న్యాయవాది సిందం శ్రీకాంత్**

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : గత 2015 లో జరిగిన ఓటుకు నోటు కేసులో టిఆర్ఎస్ పార్టీ నామినేటర్ ఎమ్మెల్సీ స్టీఫెన్సాన్ ఓటును కొనడానికి వచ్చి నోట్ల కట్టలతో ఏసీబీకి రెడ్ హ్యాండ్ గా పట్టుబడిన అప్పటి టిడిపి ఎమ్మెల్యే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బిఆర్ఎస్ పార్టీ నాయకులను అవినీతిపరులు అంటూ విమర్శించే నైతిక హక్కు లేదని, రేవంత్ రెడ్డి మాటలు చూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు న్యాయవాది సిందం శ్రీకాంత్ ఎద్దేవా చేశారు. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ కవిత ను సస్పెండ్ చేయడం, బిఆర్ఎస్ పార్టీ అంతర్గత విషయమని అన్నారు. ఈ వ్యవహారంలో తలదూర్చడం మానేసి రేవంత్ రెడ్డి తమ కాంగ్రెస్ పార్టీ అంతర్గత కుమ్ములాటలపై దృష్టి పెట్టి తమ పార్టీని చక్క పెట్టుకుంటే మంచిదని హితవు పలికారు. రేవంత్ రెడ్డి ఒకవైపు బీఆర్ఎస్ పార్టీని విమర్శిస్తూ మరోవైపు టిడిపి పార్టీని పోవడం విడ్డూరంగా ఉందని, కనీసం తను కాంగ్రెస్ పార్టీలో ఉన్నాడు విషయం మర్చిపోయి, ఎన్డీఏలో భాగస్వామి అయినా టిడిపి పార్టీని ని పొగడడం సిగ్గుచేటని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి తను కాంగ్రెస్ ప్రభుత్వం లో ముఖ్యమంత్రిని అన్న విషయం కూడా మర్చిపోయి టిడిపి ప్రచార కార్యదర్శిగా వ్యవహరిస్తున్న తీరును చూసి తెలంగాణ కాంగ్రెస్ క్యాడర్ అయోమయంలో పడిందని ఆయన ఎద్దేవా చేశారు.



# లీడ్లెస్ పేస్‌మేకర్లతో.. హృదయ స్పందన చికిత్సలో విప్లవాత్మక మార్పులు

హైదరాబాద్, మేజర్ న్యూస్: అత్యంత అధునాతన గాడ్జెట్‌లకు ఇంధనంగా పని చేసే చిన్న బ్యాటరీలను మనం చూస్తూ ఉన్నాం. అదేవిధంగా మానవ గుండె స్థిరంగా కొట్టుకునేలా చేసే ఇంకా చిన్న పరికరాన్ని ఊహించుకోండి. ఈ ఊహ ఎంత గొప్పగా ఉందో కదా! అదే ఇది. ఈ తదుపరి తరం కార్డియోవాస్కులర్ టెక్నాలజీ లీడ్లెస్ పేస్‌మేకర్ క్రమరహిత గుండె స్పందన నిర్వహించడానికి రూపొందించబడింది. గుండె చాలా వేగంగా, చాలా నెమ్మదిగా, అసమానంగా కొట్టుకున్నప్పుడు ఇది సంభవిస్తుంది. దీనికి చికిత్స చేయకుండా వదిలేస్తే తీవ్రమైన సమస్యలకు దారితీస్తాయి. ఈ సందర్భంగా ఇండియా, దక్షిణాసియా, హాంకాంగ్, తైవాన్, కొరియా ప్రాంతాల అబాట్ కార్డియాక్ రిథమ్ మేనేజ్‌మెంట్ జనరల్ మేనేజర్ అజయ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ ఈ లీడ్లెస్ పేస్‌మేకర్లు వైద్యులు అమర్చడానికి, అవసరమైతే తీసేయడానికీ సులభంగా ఉండేలా అభివృద్ధి చేయబడ్డాయన్నారు. ఇవి ఇప్పటికే ఉన్న సాంకేతికతలపై గణనీయమైన మెరుగుదలలను అందిస్తున్నాయని పేర్కొన్నారు. ఇది నిజంగా రోగుల జీవితాలను మార్చే ఆవిష్కరణ అన్నారు. హృదయ స్పందన సమస్యలను నియంత్రించడంలో కొత్త అవకాశాలను తెరుస్తుందన్నారు. ఈ సందర్భంగా యశోదా హాస్పిటల్స్ (సికింద్రాబాద్) ఎలక్ట్రోఫిజియాలజిస్ట్, డివైస్ నిపుణులు డాక్టర్ చంద్రమౌళి ఎస్ మంత్రవాడి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేలాది మంది రోగులకు పేస్‌మేకర్ శస్త్రచికిత్స అవసరం అవుతుందన్నారు. అయితే, ఈ శస్త్రచికిత్సలో కొన్ని సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. కనిపించే మచ్చలు కూడా ఉంటాయన్నారు. లీడ్లెస్ పేస్‌మేకర్లు గుండె వైద్యంలో ఒక గొప్ప పురోగతి అన్నారు. ఇవి తక్కువ శస్త్రచికిత్సతో అమర్చవచ్చన్నారు. బయటికి కనిపించవన్నారు. శస్త్రచికిత్స అనంతరం వచ్చే సమస్యలను గణనీయంగా తగ్గిస్తాయని తెలిపారు. ఈ సాంకేతికత సహజమైన గుండె స్పందన కొనసాగించేందుకు తోడ్పడుతుందని తెలిపారు. సంప్రదాయ పేస్‌మేకర్లకు ఛాతీలో కోత అవసరం అవుతుందన్నారు. లీడ్లెస్ పేస్‌మేకర్లు హృదయంలోకి క్యాథెటర్ (సన్నని గొట్టం) సహాయంతో ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. కొత్త తరం పేస్‌మేకర్లు అమరికకు ముందు గుండె ఎలక్ట్రికల్ మ్యాప్ చూపే విధంగా రూపొందించబడ్డాయని పేర్కొన్నారు. రోగులు కోలుకునే సమయం గణనీయంగా తగ్గడం లీడ్లెస్ పేస్‌మేకర్ తో అతిపెద్ద ప్రయోజనం అన్నారు. రోగులు తక్కువ సమయంలోనే ఇంటికి వెళ్లవచ్చన్నారు. పెద్దగా ఆంక్షలు లేకుండా తమ దైనందిన జీవితాన్ని తిరిగి ప్రారంభించవచ్చన్నారు. లీడ్లెస్ పేస్‌మేకర్‌ను ప్రత్యేకంగా నిలబెట్టేది దాని భద్రతతో కూడిన చికిత్సను అందించగల శక్తి, రోగుల మారుతున్న అవసరాలకు అనుగుణంగా ఉండే సామర్థ్యం అన్నారు. గుండె సంరక్షణలో ఈ సాంకేతికత సరి కొత్త ప్రమాణాన్ని సృష్టిస్తోందన్నారు.

# 70 ఏళ్ల వయసు రిటైర్డ్ ఉద్యోగి గుండె వ్యాధి నుండి కోలుకున్నారు

**డా. సాయి సుధాకర్ , గ్లెనీగల్స్ హాస్పిటల్, డైరెక్టర్ - కార్డియాక్ సైన్సెస్, చీఫ్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, చీఫ్ కార్డియాక్ ట్రాన్స్‌ప్లాంట్**




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: తెలుగు రాష్ట్రాల్లో భారత దేశపు మొట్టమొదటి మేక్ ఇన్ ఇండియా మైట్రల్ క్లిప్ శస్త్రచికిత్స ఒక 70 ఏళ్ల రిటైర్డ్ ఉద్యోగి, గత రెండేళ్లుగా తీవ్రమైన శ్వాసకోశ ఇబ్బందులు, కాళ్ల వాపు, ప్రతిరోజు పనులు చేయలేని స్థితి వంటి సమస్యలతో బాధపడుతున్న రోగి, భారతదేశపు మొదటి మేక్ ఇన్ ఇండియా మైట్రల్ క్లిప్ పరికరం ద్వారా తెలుగురాష్ట్రాల్లో విజయవంతంగా చికిత్స పొందారు. ఆ రోగికి తీవ్రమైన మైట్రల్ రిగర్జిటేషన్ అని నిర్ధారణ అయ్యింది. ఇందులో గుండె కింది గది నుండి పై గదికి రక్తం వెనక్కి లీక్ అవుతుంది. కాలక్రమేణా ఈ వ్యాధి తీవ్రమై,నడవడం రోజువారీ పనులు చేయడం అసాధ్యమైంది.ఈ సందర్భంగాగ్లెనీగల్స్ హాస్పిటల్,హైదరాబాద్ లో డైరెక్టర్ – కార్డియాక్ సైన్సెస్, చీఫ్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, చీఫ్ కార్డియాక్ ట్రాన్స్‌ప్లాంట్ వైద్యుడు డా. సాయి సుధాకర్ మాట్లాడుతూ, తీవ్రమైన మైట్రల్ రిగర్జిటేషన్ ఉన్న రోగులు సాధారణంగా వయస్సు, రక్తపోటు, మధుమేహం, ఊబకాయం, బలహీనత లేదా మూత్రపిండం, ఊపిరితిత్తులు,కాలేయ సమస్యల వల్ల శస్త్రచికిత్సకు అధిక ప్రమాదంలో ఉంటారు. చికిత్స లేకుండా ఉంటే ఎంఆర్ చాలా తీవ్రమైన పరిణామాలకు దారి తీస్తుంది .50% కంటే ఎక్కువ మంది బతకలేరు, ఒక సంవత్సరంలో మరణాల రేటు 57% వరకు ఉంటుంది. అలాంటి రోగులకు ఈ శస్త్రచికిత్స లేని ప్రక్రియ ప్రాణరక్షక ప్రత్యామ్నాయం అవుతుంది అన్నారు. మేక్ ఇన్ ఇండియా ప్రయోజనం ఈ విజయవంతమైన కేసు మేక్ ఇన్ ఇండియా పథకం ద్వారా ప్రపంచ స్థాయి ,తక్కువ ఖర్చుతో చికిత్సా మార్గాలు భారతీయ రోగులకు అందుబాటులోకి వస్తున్నాయని చాటిచెప్పింది. తక్కువ ధరలో లభించడం వల్ల, ఇప్పుడు దేశవ్యాప్తంగా మరింతమంది రోగులు అధునాతన హృదయ సంరక్షణ పొందగలరు అన్నారు.

# పైసాబజార్ మొదటి రిటైల్ స్టోర్ గురుగ్రామ్‌లో ప్రారంభం

హైదరాబాద్ మేజర్ న్యూస్: భారతదేశంలో అతిపెద్ద క్రెడిట్ మార్కెట్‌ప్లేస్, ఉచిత క్రెడిట్ స్కోర్ ప్లాట్‌ఫారమ్ పైసాబజార్ గురుగ్రామ్‌లో మొదటి రిటైల్ స్టోర్‌ను ప్రారంభించింది. ఈ సందర్భంగా పైసాబజార్ సీఈఓ సంతోష్ అగర్వాల్ మాట్లాడుతూ ఈ రిటైల్ స్టోర్లలో వినియోగదారులు వ్యాపార రుణాలు, వ్యక్తిగత రుణాలు, గృహ రుణాలు, క్రెడిట్ కార్డులు, ఇతర ఆఫర్లు కూడా పొందే అవకాశం కలదన్నారు. క్రెడిట్ ప్రొఫైల్ బలోపేతానికి నిపుణుల సలహాలు కూడా అందుబాటులో ఉంటాయన్నారు. టెక్నాలజీ వినియోగంలో సౌకర్యంగా లేని వినియోగదారులు ఈ స్టోర్ల ద్వారా సమగ్ర సమాచారం పొందుతూ సులభంగా క్రెడిట్ నిర్ణయాలు తీసుకోవచ్చన్నారు. ఈ రిటైల్ స్టోర్ మాకు కొత్త వ్యాపార నమూనా అన్నారు. ఇది ఫిజికల్ అనుభవంలో ఉన్న ఆత్మీయతను, టెక్నాలజీ ఆధారిత సాఫ్ట్ అనుభవాన్ని కలుపుతుందన్నారు. ఫిజికల్ గా వ్యాపారాన్ని విస్తరించడమే కాకుండా వినియోగదారుల నమ్మకాన్ని మరింత పెంచనున్నామని పేర్కొన్నారు. ఈ రిటైల్ స్టోర్ల ప్రారంభం పైసాబజార్ తీసుకున్న ఒక ముందడుగు అన్నారు. డిజిటల్ – ఫిజికల్ మధ్య ఉన్న అంతరాన్ని పూరించడంలో ఇవి సహాయపడతాయని తెలిపారు.

# మహాగణపతి నమోస్తుతే

నల్లకుంట, మేజర్ న్యూస్: ఖైరతాబాద్ శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతి (బడాగణేశ్) ను సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు పటేల్ దంపతులు దర్శించు కున్నారు.అత్యంత భక్తిశ్రద్ధలతో హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు.



# బాలానగర్ లో మండపాలలో మాజీ కార్పొరేటర్ కాండూరి నరేంద్ర ఆచార్య పాల్గొని ప్రత్యేక పూజలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని పలు వినాయక మండపాలను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ కార్పొరేటర్ కాండూరి నరేందర్ ఆచార్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 9 ఫైర్ వినోద్ నాయుడు, ప్రదీప్,ఉపేందర్ రెడ్డి, కాళిదాస్,కిషోర్ కుమార్ రెడ్డి తదితరులు పాత మిత్రుడు గోల్డ్ మ్యాన్ చిన్నా గౌడ్ తో పాటు స్థానిక నేతలు పుల్లి శ్రీకాంత్ గౌడ్ పటేల్ , దారం సతీష్ గుప్తా లు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల్లో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న జిల్లా గణేష్ నేత



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధి సాయి నగర్, చిత్రపతి శివాజీ నగర్, శివమ్మ బస్తి, పీజేఆర్ నగర్, మహావీర్ నగర్, పాపమ్మ బస్తి, దత్తాత్రేయ కాలనీ ఆల్విన్ కాలనీల్లో నెలకొల్పిన వినాయక మండఫాలను సందర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గణేష్ నేత తదనంతరం అణా ప్రసాద కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా గణేష్ నేత మాట్లాడుతూ ప్రతి బస్తీల్లో , కాలనీ లో అడుగడునా విఘ్నవినాయకుణ్ణి నెలకొల్పి ఘనంగా పూజ కార్యక్రమాలు చేయడం అన్ని కాలనీల్లో ఐక్యమత్యంగా భక్తిభావాని వెదజల్లే వాతావర్ణాన్ని ఏర్పచడం శుభపరిణామం అధిదేవుని కృఫా మన అందయిపైన వుండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అంజేయులు, రాజు, లక్ష్మినారాయణ, హరీష్, వీరేష్ , ముజీబ్, వాసు, సంగమేశ్వర్, సాయి, వెంకటకృష్ణ, లాలన్, రెహమాన్, నరసింహా, శివ, సత్య, గిరి ,మహేష్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలు ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయి : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : గణేష్ ఉత్సవాలు ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ అన్నారు. బుధవారం వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని గండిమైసమ్మ బహదూర్పల్లి, గగిల్లాపూర్ తండా గ్రామాలలో పలు అసోసియేషన్ సభ్యులు వారు ఏర్పాటు చేసిన గణనాథులను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని వేడుకున్నారు. భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనాలు జరుపుకోవాలని యువతకు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు ఎల్లుగారి సత్యనారాయణ, మహేందర్ యాదవ్, భారత్ కుమార్, శంకర్ నాయక్, సీనియర్ నాయకులు కొర్ర రవీందర్ నాయక్, 27వ వార్డు ప్రెసిడెంట్ అమర్ సింగ్, మాజీ వార్డు సభ్యులు బాలకృష్ణ, దుండిగల్ మునిసిపల్ యూత్ ప్రెసిడెంట్ మైసిగారి శ్రీకాంత్, వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ యాదవ్, స్థానిక నాయకులు, అసోసియేషన్ సభ్యుల, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లోని రాంగోపాల్‌పేట డి వి కాలనీలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవ్ దగా,రితేష్ గోయెల్, రిషబ్ జైన్, నితేష్ భోలే, అంకిత్ అగర్వాల్, కౌశల్ జైన్,మిథున్ జైన్ నిఖిల్ గాంధీ పాల్గొన్నారు. హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో

## బాలగణపతికి ప్రత్యేక పూజలు : డాక్టర్ పి.వి రవిశేఖర్ రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : ఎర్రగడ్డలో కేవలం (చిన్న పిల్లలు) చిన్నారులందరు కలిసి ప్రతిష్టించిన బాల గణపతికి ప్రత్యేక పూజలు చేస్తున్న కన్స్యూమర్ రైట్స్ కమిషన్ నేషనల్ సెక్రటరీ పి.వి. రవిశేఖర్‌రెడ్డి

## సైనిక్‌పురిలో హ్యాపీ సిరామిక్స్ ప్రీమియం టైల్స్ షోరూం ప్రారంభం



ఉప్పల్ మేజర్‌న్యూస్ : సైనిక్‌పురిలో ఈశ్వరపురి కాలనీ, హై-టెన్షన్ రోడ్‌లో "హ్యాపీ సిరామిక్స్ ప్రీమియం టైల్స్ షోరూం"ను బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూం ప్రొప్రైటర్ ఎన్. రమేష్ యాదవ్ మాట్లాడుతూ ఆధునికరించిన షో రూమ్‌లో ఏజీయల్ ప్రీమియం టైల్స్, బాత్ రూమ్ గృహోపకరణాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా లగ్జరీ, హస్తకళతో కూడిన టైల్స్, గృహోపకరణాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నాణ్యత, సౌందర్యం ఆవిష్కరణల కలయికకు ఏజీఎల్ సాక్ష్యంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీయల్ టైల్స్ అసోసియేట్ డైరెక్టర్ షానాక్ పటేల్, ఏజీయల్ టైల్స్ ఏవిపి మిస్టర్ పరేష్ రావాని, ఏజీయల్ టైల్స్ డిజిఎం మిస్టర్‌జాన్ కె మామెన్, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బిఆర్ఎస్ నాయకులు కాసం మహిపాల్ రెడ్డి, పెద్దాపురం కుమారస్వామి షేక్ అబ్దుల్ రహీం తదితరులు పాల్గొన్నారు.

## బాలాపూర్ విఘ్నేశ్వరుడిని దర్శించుకున్న పోలీస్ కమిషనర్, జీహెచ్ఎంసీ కమిషనర్, అధికారులు



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):బాలాపూర్ గణేష్ నిమజ్జనం శోభాయాత్ర మార్గంను పరిశీలించే ముందు కమిషనర్ సివి ఆనంద్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్, రాచకొండ సీపీ సుధీర్ బాబు,హైడ్రా కమిషనర్ ఏ వి రంగనాథ్, హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సిపి జోయల్ డేవిడ్,హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన లు బాలాపూర్ గణేష్ ను దర్శించుకున్నారు.వీరికి బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి చైర్మన్ నిరంజన్ రెడ్డి, కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. అధికారులకు నిర్వాహకులు స్వామి వారి కండువా వేసి, ప్రసాదం అందజేశారు

## బల్కంపేట ఎల్లమ్మ దేవస్థానం హుండీ లెక్కింపు



అమీర్ పేట,మేజర్ న్యూస్:బల్కంపేట ఎల్లమ్మ దేవస్థానం హుండీ లెక్కింపు బుధవారం నిర్వహించారు.జూలై 7 నుంచి సెప్టెంబర్ 3 వరకు వచ్చిన 59 రోజులు హుండీ ఆదాయాన్ని దేవస్థానం ఆవరణలో లెక్కించారు.మొత్తం ఆదాయం రూ.86,39,008లుగా దేవస్థాన అధికారులు పేర్కొన్నారు.ఇందులో సాధారణ హుండీ ఆదాయం రూ. 84,57,274 కాగా,అన్నదానం హుండీకి రూ.1,81,734 వచ్చిందన్నారు.విదేశీ కరెన్సీలో యూఎస్ డాలర్లు 122,మలేషియా కరెన్సీ1,పౌండ్స్ 15, ఖతర్ 1,యూరోప్ 1,యూఏఈ 65, చైనా 1,బెహరిన్ 1తో పాటు కొంత బంగారం, వెండి వచ్చినట్లు వెల్లడించారు.ఈ లెక్కింపు ప్రక్రియలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్, ఈఓ పి. శేఖర్, దేవస్థానం వ్యవస్థాపక ఛైర్మన్ కె.సాయిబాబా గౌడ్, ట్రస్ట్ బోర్డు సభ్యులు,ఎండోమెంట్స్ డిపార్ట్మెంట్, సికింద్రాబాద్ ఇన్‌స్పెక్టర్ శ్రీదేవి,సుపరింటెండెంట్ హైమవతి,సిబ్బంది, భక్తులు,బ్యాంక్ ఆఫ్ బరోడా ఎస్.ఆర్. నగర్ బ్రాంచ్ అధికారులు పాల్గొన్నారు.

# బి.ఫార్మ్ సీట్లు పెంపునకు పీసీఐ ఆమోదం

### - హర్షం వెలిబుచ్చిన గీతం ఉన్నతాధికారులు - ఈ విద్యా సంవత్సరం నుంచే ప్రవేశాలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ, హైదరాబాదులోని బ్యాచిలర్ ఆఫ్ ఫార్మసీ (బి.ఫార్మ్) కోర్సులో ప్రవేశాలను 60 నుంచి 100 సీట్లకు పెంచడానికి ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ) ఆమోదం తెలిపింది. ఈ విషయాన్ని ఆ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శివకుమార్ బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ విద్యా సంవత్సరం (2025-26) నుంచే పెంచిన 40 సీట్లలో కూడా ప్రవేశాలు కల్పించడానికి అనుమతిచ్చినట్టు ఆయన తెలిపారు. ఈమేరకు ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రిజిస్ట్రార్-కమ్-కార్యదర్శి నుంచి అధికారిక ఉత్తర్వులను అందుకున్నట్టు ప్రొఫెసర్ శివకుమార్ వెల్లడించారు. అలాగే మాస్టర్ ఆఫ్ ఫార్మసీ (ఎం.ఫార్మ్)లోని ఫార్మాస్యూటికల్ అనాలిసిస్, ఫార్మాస్యూటిక్స్, ఫార్మకాలజీలలో గతంలోనే మంజూరు చేసిన ఒక్కొక్క కోర్సులో 15 సీట్లను యథాతథంగా కొనసాగించడానికి కూడా పీసీఐ ఆమోదం తెలిపిందన్నారు.పీసీఐ అధికారులు అధికారిక పరిశీలన అనంతరం, గీతం స్కూల్ ఫార్మసీ ప్రగతి,ప్రమాణాలను ప్రోత్సహించేలా ఆదేశాలు జారీచేయడం పట్ల గీతం ఉన్నతాధికారులు హర్షాతిరేకాలను వ్యక్తం చేసినట్టు ప్రిన్సిపాల్ వివరించారు. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, పలువురు డైరెక్టర్లు ఆనందాన్ని వ్యక్తం చేయడంతో పాటు,ఈ విస్తరణ ఆశావహ విద్యార్థుల అవకాశాలను పెంచుతుందని అభిప్రాయపడినట్టు తెలిపారు. ఆరోగ్య సంరక్షణ రంగం యొక్క పెరుగుతున్న డిమాండ్లను తీర్చగల నైపుణ్యం కలిగిన ఫార్మసీ నిపుణులను రూపొందించడంలో సంస్థ యొక్క నిబద్ధతను ఈ గణనీయ పురోగతి బలోపేతం చేస్తుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. బి.ఫార్మ్ లో ప్రవేశం కోరుకునే అభ్యర్థులు మరిన్ని వివరాల కోసం %ఙఙఙ.స్త్రఙ్ఖుఎ.వసబ% ను సందర్శించాలని, లేదా 08455-221401 లేదా 402ని సంప్రదించవచ్చని ప్రొఫెసర్ శివకుమార్ సూచించారు.



# బాలాపూర్ వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు

▶▶ వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన వారిలో పోలీస్ కమీషనర్ సి.వి.ఆనంద్–కమీషనర్ ఆర్.వి. కర్ణన్–జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

▶▶ ఈనెల 6వ తేదిన వినాయక సామూహిక శోభయాత్ర నిమజ్జనంకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు–పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్





సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ఈనెల 6వ తేదిన వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హైదరాబాద్ నగరంలో నిర్వహించే వినాయక నిమజ్జనానికి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ తెలిపారు. బుధవారం నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ ప్రత్యేకంగా బల్దియా కమీషనర్ ఆర్.వి. కర్ణన్,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి,రాచకొండ కమీషనర్ సుధీర్‌బాబు,నగర అదనపు సి.పి. విక్రమ్‌సింగ్ మాన్,హైడ్రా కమీషనర్ ఏ.వి. రంగనాథ్,నగర ట్రాఫిక్ జాయింట్ సి.పి. జోయల్ డేవీస్‌లతోకల్సి బాలాపూర్ గణేష్ నిమజ్జనం శోభయాత్ర జరిగే రూట్ మ్యాప్‌ను క్షేత్రస్థాయిలో సమిష్టిగా పరిశీలించారు. శోభయాత్ర మార్గంలో కీలకమైన బాలాపూర్,చార్మినార్ సర్కిల్,మెజంజాహీ మార్కెట్ చౌరస్తా,తెలుగు తల్లి ప్లై ఓవర్ బ్రిడ్జి వరకు నిర్వహించే నిమజ్జన ఊరేగింపు మార్గాలను ప్రత్యేకంగా పరిశీలించి, విగ్రహాలను తీసుకెళ్లె వాహనాలు,వాటి ఏత్తు ఆధారంగా పోలీస్ కమీషనర్ పలు సూచనలు చేశారు. నెక్లెస్ రోడ్డు పీపుల్స్ ప్లాజావద్ద నిమజ్జం ఏర్పాట్లనుకూడ వారందరుకల్సి పరిశీలించారు. నగరంలో విగ్రహాల ఊరేగింపులు,పోలీసు బందోబస్తు, వ్యర్థాల తొలగింపు,నిరంతరం విద్యుత్ సరఫరా,ట్రాఫిక్ దారి మళ్ళింపు,అత్యవసర వైద్య సేవలు తదితర అంశాలపైకూడ అధికారులతో మార్గమధ్యంలో ఆగుతూ చర్చించి,వివిధ శాఖలద్వారా చేపట్టిన ఏర్పాట్లను కూడ వారు పరిశీలించి,తగిన సూచనలు,సలహాలు అందించారు. అనంతరం నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ నగరంలో గణేష్ నిమజ్జన సామూహిక శోభయాత్ర ప్రశాంత వాతావరణంలో జరిగేలా సుమారు 30వేల మంది పోలీసు సిబ్బందిచేత భద్రత ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. ఖైరతాబాద్,బాలాపూర్ వినాయకుడిల శోభయాత్ర సకాలంలో పూర్తి అయ్యేలా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించినట్లు, సంబంధిత ప్రభుత్వ శాఖల సమన్వయంతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఏమైనా పెండింగ్ పనులు ఉంటే వెంటనే పూర్తి అయ్యేలా చూస్తామని,నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో ముగిసేందుకు మండపాల నిర్వాహకులు,ప్రజలు తమ పోలీసులకు పూర్తిగా సహకరించాలన్నారు. బల్దియా కమీషనర్ ఆర్.వి. కర్ణన్ ప్రసంగిస్తూ గ్రేటర్ హైదరాబాద్ నగరంలో 20 ప్రధాన లేక్‌లతోపాటు బల్దియా ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 72 కృత్రిమ కొలనుల్లోకూడ చిన్న వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు తగిన ఏర్పాట్లు చేశామన్నారు. నగరంలోని అన్ని ప్రధాన లేక్‌లలో 134 స్థిర క్రేన్‌లు,259 మొబైల్ క్రేన్‌లుకూడా ఏర్పాటు చేసినట్లు,56,187 టెంపరరీ లైట్లుకూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. హైడ్రా, పర్యాటక శాఖ సమన్వయంతో హుస్సేన్‌సాగర్‌లో 9 బోట్లను,డిఆర్ఎఫ్. టీంలను ,200 గజ ఈతగాళ్ళనుకూడ సిద్ధంగా ఉంచామన్నారు. పోలీసు సహకారంతో 13 కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేశామని, 303.3 కిలోమీటర్ల మేర ప్రధాన ఊరేగింపు మార్గంలో గణేష్ విగ్రహాల నిమజ్జనం ఊరేగింపు సజావుగా జరిగేందుకు 160 గణేష్ యాక్షన్ టీమ్‌లను రంగంలోకి దింపినట్లు ఆయన తెలిపారు. నిమజ్జనం వేడుకల్లో పారిశుద్ధ్యతకు పెద్దపీటం వేసేలా 14,486 మంది శానిటేషన్ వర్కర్‌లను మూడు షిఫ్ట్‌ల్లో రోజుకు 24 గంటలు పనిచేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈనెల 2వ తేదినుంచి నగర వ్యాప్తంగా 1,21,905 గణేష్ ప్రతిమల నిమజ్జనం జరిగిందని,ఈనెల 6వ తేదిన సుమారు 50వేల విగ్రహాలు నిమజ్జనానికి వస్తాయని తగిన అంచనా వేయడం జరిగిందని,ఆదిశగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు బల్దియా కమీషనర్ తెలిపారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మాట్లాడుతూ శాఖల వారిగా చేపట్టిన ఏర్పాట్లను సమీక్షిస్తూ, హైదరాబాద్ జిల్లాలో సంబంధిత శాఖలను సమన్వయపరుస్తూ గణేష్ నిమజ్జనంను సజావుగా జరిగేలా చూస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రధానంగా విద్యుత్ సమస్యలపై ప్రత్యేక దృష్టిని పెట్టామని,ఒక ప్రణాళిక ప్రకారం బల్దియా ,జిల్లా అధికారులు సమన్వయంతో కల్సి పనిచేస్తున్నారని,నిమజ్జనం శోభయాత్రకు భక్తులు,ప్రజలు పూర్తిగా సహకరించాలని ఆమె కోరారు. ప్రారంభంలో బాలాపూర్ వినాయకుడికి నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్,బల్దియా కమీషనర్ ఆర్.వి. కర్ణన్,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, రాచకొండ పోలీస్ కమీషనర్ సుధీర్‌బాబు, హైడ్రా కమీషనర్ ఏ.వి. రంగనాథ్,నగర అదనపు సి.పి. విక్రమ్‌సింగ్ మాన్, నగర ట్రాఫిక్ జాయింట్ సి.పి. జోయల్ డేవిస్‌లు ప్రత్యేకంగా పూజలు నిర్వహించి,అనంతరం వినాయక నిమజ్జనం సామూహిక శోభయాత్ర రూట్ మ్యాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలాపూర్ వినాయక ఉత్సవ సమితివారు ప్రత్యేకంగా ఇక్కడికి విచ్చేసి, వివిధ శాఖల అధికారులను శాలువాకప్పి ఘనంగా సత్కరించి, ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి శశిధర్, బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కె. నిరంజన్‌రెడ్డి, సభ్యులు, ఆర్. అండ్ బి.,విద్యుత్, రెవెన్యూ, బల్దియా, హెచ్.ఎం.డి.ఏ.,పోలీస్, జల మండలి,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బాలాపూర్ వినాయకుడు నిమజ్జనంకు బయలుదేరే రూట్ మ్యాప్ ప్రాంతాల వివరాలు ఇలా ఉన్నాయి.....

కట్ట మైసమ్మ దేవాలయం,కేశవగిరి,చంద్రాయణ్‌గుట్ట చౌరస్తా,మహబూబ్‌నగర్ చౌరస్తా,ఇంజన్ బౌలి,అలియాబాద్,నాగులచింత జంక్షన్,హిమ్మత్‌పురా, చార్మినార్,మదీనా ఏక్స్ రోడ్,అఫ్జల్‌గంజ్,మెజంజాహీ మార్కెట్,అబిడ్స్ జి.పి.ఓ.,బి.జె.ఆర్ విగ్రహం,బషీర్‌బాగ్ చౌరస్తా, లిబర్టీ,అంబేద్కర్ విగ్రహం,హుస్సేన్‌సాగర్ (ట్యాంక్‌బాండ్)లో నిమజ్జం చేస్తారు.ఖైరతాబాద్‌లోని బడా గణేష్ నిమజ్జనంకు బయలుదేరే రూట్ మ్యాప్ ప్రాంతాల వివరాలు ఇలా ఉన్నాయి..... ఖైరతాబాద్‌నుంచి బయలుదేరిన బడా గణేష్ పాత పి.ఎస్. సైఫాబాద్,ఇక్బాల్ మినార్,తెలుగు తల్లి ,అంబేద్కర్ విగ్రహంనుంచి హుస్సేన్‌సాగర్ (ట్యాంక్‌బాండ్)కు చేరుకుని, అక్కడే నిమజ్జనం చేస్తారు.

# చార్మినార్ వద్ద వినాయక నిమజ్జం కొనసాగే మార్గంలో పాదయాత్ర నిర్వహించిన వివిధ శాఖల అధికారులు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః వినాయక సామూహిక శోభ యాత్ర నిమజ్జనంకు సంబంధించి బుధవారం నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ ప్రత్యేకంగా బల్దియా కమీషనర్ ఆర్.వి. కర్ణన్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి,రాచకొండ కమీషనర్ సుధీర్‌బాబు,నగర అదనపు సి.పి. విక్రమ్‌సింగ్ మాన్,హైడ్రా కమీషనర్ ఏ.వి. రంగనాథ్,నగర ట్రాఫిక్ జాయింట్ సి.పి. జోయల్ డేవీస్‌లతోకల్సి చార్మినార్ పరిసరాల్లో పాదయాత్ర నిర్వహించారు. ఈ మార్గంలో ఏలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా,శోభయాత్ర సాజావుగా,సాఫీగా కొనసాగేందుకు వివిధ ప్రభుత్వ శాఖల అధికారుల సమన్వయంతో పూర్తి ఏర్పాట్లు చేపడుతున్నట్లు నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ తెలిపారు. వినాయక విగ్రహాల నిమజ్జనం ఊరేగింపు మార్గంలో క్విక్ రెస్పాన్స్ టీమ్‌లు, డాగ్ స్క్వాడ్‌లు,యాంటీ చైన్ స్నాచింగ్ బృందాలు,షీ టీమ్‌లనుకూడ మోహరిస్తున్నట్లు ఆయన చెప్పారు. నిమజ్జనం రోజున బల్దియా, హెచ్.ఎం.డి.ఏ., ట్రాన్స్‌కో,ఆర్.అండ్ బి.,జలమండలి,ఆర్.టి.ఏ.,వైద్య,ఆరోగ్య శాఖవంటి విభాగాల సీనియర్ అధికారులు ఉమ్మడి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో టిజిఐసిసిసిలో అందుబాటులో ఉంటూ వినాయక నిమజ్జంను పర్యవేక్షిస్తుం టారని ఆయన తెలిపారు. మిలాద్ –ఉన్ –నబీ పండుగకూడా 6వ తేదిన ఉన్నదని,ఆరోజు నిర్వహించాల్సిన ఊరేగింపును ముస్లీం మత పెద్దలు ఎంతో పెద్ద మనసుతో వారి ఊరేగింపున ఈనెల 14వ తేదికి వాయిదా వేసుకున్నట్ల ఆయన తెలిపారు. ఈ సంవత్సరం వినాయక విగ్రహాల ఊరేగింపు,నిమజ్జనం సందర్భంగా ఏలాంటి చిన్న సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని,భక్తులు, ఊరేగింపు,నిమజ్జనం సమయం లో,విధి నిర్వహణలోనున్న తమ పోలీసులకు పూర్తిగా సహకరించాలని ఆయన కోరారు.

# దావత్ బిర్యాని హౌజ్ గణనాధునికి కొలిశెట్టి సంజయ్‌కుమార్ ప్రత్యేక పూజలు

▶▶ సంజయ్‌కుమార్‌ను సత్కరించిన నిర్వాహకులు సునిల్

▶▶ వైభవంగా గణనాధుడి నిమజ్జనం కార్యక్రమం



వనస్థలిపురం,మేజర్న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని జడ్‌పి రోడ్‌లో ఉన్న దావత్ బిర్యానీ హౌజ్ ప్రొపైటర్ సునీల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుని నిమజ్జం కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ నిర్వాహకుల ఆహ్వానం మేరకు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సునిల్ సంజయ్‌కుమార్‌ను శాలువాతో సత్కరించారు. అనంతరం సంజయ్‌కుమార్ మాట్లాడుతూ దావత్ బిర్యాని హౌజ్ ప్రొప్రైటర్ సునిల్ ఆధ్వర్యంలో గణనాదుడి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయని, నిత్య పూజలందుకున్న గణనాధుడి శోభాయత్రను నిర్వాహకులు బ్యాండ్‌మేళాలు, సాంప్రదాయ నృత్యాల మధ్య కనుల పండువగా నిర్వహించడం పట్ల సంజయ్‌కుమార్ సంతోషం వ్యక్తం చేశారు.

# 104 లో పని చేస్తున్న ఫార్మసీ ఆఫీసర్స్‌ను రెగ్యులర్ చేయాలి

**స్టేట్ ప్రెసిడెంట్ బత్తిని సుదర్శన్ గౌడ్**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హైదరాబాద్, కోఠి లో రాష్ట్ర అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ అధ్యక్షతన 104ఫార్మసీ ఆఫీసర్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో104 సర్వీస్ లో పని చేస్తున్న ఫార్మసీ ఆఫీసర్స్ కు కంటిన్యూ యేషన్ ఇచ్చి పెండింగ్ లో ఉన్న 5 నెలలు వేతనాలు వెంటనే విడుదల చేయాలి,17 సం. లుగా గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఫార్మసీ ఆఫీసర్స్ సేవలను గుర్తించి వెంటనే రెగ్యులర్ చేయాలి. లేనిచో 300 ఓ సి యస్ క్రింద నియమించాలి.పై సమస్యలు అన్నింటి మీద రాష్ట్ర ఉన్నతాధి కారులకు, మరియు హెల్త్ మినిస్టర్ గారికి కలిసి పరిష్కారం చేయుటకు కృషి చేస్తామని సెంట్రల్ కమిటీ ద్వారా హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.శరత్ బాబు, స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ జాలిగామ అశోక్,యాదాద్రి జిల్లా గాదె.శ్రీనివాస్, ములుగు వైకుంఠం, సిద్దిపేట నారాయణ.ఖమ్మం మన్మధరావు,కరీంనగర్ హేమలత, హనుమకొండ ప్రభావతి,కొత్తగూడెం రవికుమార్,మహబూబాబాద్ రవీందర్, కొత్తగూడెం సుధా,వరంగల్ ధర్మరాజ, రంగారావు, సృజన, ప్రశాంతి, సరళరాణి, సుధారాణి తదితరులు పాల్గొన్నారు

# గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో అన్న ప్రసాద వితరణ



హయత్ నగర్, మేజర్ న్యూస్: గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. బుధవారం నాగోల్ శివాజీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొని భక్తులకు ప్రసాద వితరణ చేశారు. అంతకు ముందు ఆయన స్వామివారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# ఘనంగా జె.ఎస్. హాస్పిటల్ వారి గణనాధుడి శోభాయాత్ర

▶▶ నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొన్న కొలిశెట్టి సంజయ్‌కుమార్

▶▶ సంజయ్‌కుమార్‌ను సత్కరించిన ఆసుపత్రి ఎండి శ్రీనివాస్



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని హుడా కాలనీలోని జె.ఎస్ ఆసుపత్రి ఎండి శ్రీనివాస్, డాక్టర్ జయంతిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుడి శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. నిమజ్జన కార్యక్రమానికి నిర్వాహకుల ఆహ్వానం మేరకు స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు సంజయ్‌కుమార్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన శోభయాత్ర కార్యక్రమం సాంప్రదాయ నృత్యాలు, డప్పు చప్పుళ్ల మధ్య కనుల పండువగా జరిగింది. నిష్టతో ప్రతి రోజు ప్రత్యేక పూజలు నిర్వహించిన స్వామి వారిని ఘనంగా ఊరేగించి నిమజ్జనం చేయడం సంతోషదాయకంగా ఉందని ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ తెలిపారు. గణనాధుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ ఆకాంక్షించారు.

## గణపతి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి : మాజీ డిప్యూటీ మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : దేశంలో అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగలలో వినాయక చవితికి ప్రత్యేక స్థానం ఉన్నదని, శివపార్వతుల కుమారుడైన గణేశుడి జన్మదినంగా భావించే ఈ పండుగను దేశవ్యాప్తంగా ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప జెఎస్ఆర్ యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని బుధవారం మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ పెద్దిరెడ్డి సుజాత, యువ నాయకులు ఆనంద్ రెడ్డిలు సందర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజలతో పాటుగా అన్నప్రాసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో జెఎస్ఆర్ యూత్ అసోసియేషన్ సభ్యులు ప్రవీణ్, ఉమాశంకర్, సందీప్, శ్రీకాంత్, తేజ రాజు, నాయకులు కుమార్ రెడ్డి, శివ, కాలనీ వాసులు, స్థానిక నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కూన శ్రీశైలం గౌడ్ పలు గణపతి మండపాలలోని గణనాధుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వినాయకుడి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని గాజులరామారం డివిజన్ చంద్రగిరి నగర్, శ్రీరామ్ నగర్(బి) లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ గణపతి మండపల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక మార్గంలో ఉన్న వారికి అన్నదానం ఒక పవిత్రమైన అర్పణగా భావించడం భారతదేశంలో కొన్ని వేల సంవత్సరాలుగా ఉన్న ఒక గొప్ప సంస్కృతి అని తెలిపారు. అన్నదానం చేయడంలో ఒక ఆనందం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, గుమస్తా మధుసూదన్, రఘు రెడ్డి, సంతోష్, శ్రీరామ్, వజ్రప్ప, లింగప్ప, సాంబన్న, నరసింహ, దేవరాజ్, రాము, రాములు, సాయి, ఆసిఫ్, ముస్తకిం, రజాక్, రాంబాబు, ఉజిరప్ప, రవి మహేష్, విజయ్, లింగప్ప, బాబు, అజయ్, శివ, బస్తీ వాసులు, మహిళలు భక్తులు పాల్గొన్నారు.

## భారత ఆరోగ్యరంగంలో పేషెంట్ సర్వీస్ కొత్త దిశ చూపిస్తున్న క్యూ ఎం ఎస్ ఎం ఏ ఎస్

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశంలో పేషెంట్ సర్వీస్ ప్రోగ్రామ్‌లకు కొత్త నిర్వచనం ఇస్తూ క్యూ ఎం ఎస్ మెడికల్ అల్లైడ్ సర్వీసెస్ (క్యూ ఎం ఎస్ ఎం ఏ ఎస్) సారథి హెల్త్‌కేర్‌ను స్వాధీనం చేసుకుంది. ప్రపంచవ్యాప్తంగా పేషెంట్ సర్వీస్ ప్రోగ్రామ్‌లు (పి ఎస్ పి) ఆరోగ్యరంగంలో కీలక స్తంభాలుగా మారుతున్నాయి. ఇవి కేవలం మందుల పంపిణీ వరకు పరిమితం కాకుండా, నిరంతర రోగి భాగస్వామ్యం, కొలిచే ఆరోగ్య ఫలితాలపై దృష్టి పెడుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా పి ఎస్ పి లు 70 బిలియన్ డాలర్ల పరిశ్రమగా ఎదిగినా, భారతదేశంలో ఇంకా సమగ్ర వినియోగం దశలోనే ఉన్నాయి. సారథి, దీర్ఘకాలిక రోగనిర్వహణలో పేషెంట్-సెంట్రిక్ ప్రోగ్రామ్‌లు రూపొందించిన తొలి సంస్థగా గుర్తింపు పొందింది. క్యూ ఎం ఎస్ ఎం ఏ ఎస్‌తో కలసి ఇప్పటివరకు 100కు పైగా నగరాల్లో 2.5 లక్షల రోగులకు మద్దతు అందించింది. ప్రస్తుతం సంస్థ వద్ద 900 మందికి పైగా డైటీషియన్లు, 135 మంది ధృవీకృత డి ఎం ఎల్ టీలు, అధునాతన నిర్ధారణ పరికరాల నెట్‌వర్క్ ఉన్నాయి. అదనంగా 130కుపైగా సంస్థాగత క్లయింట్లు, అందులో 50 ప్రముఖ ఫార్మా కంపెనీలు భాగస్వాములుగా ఉన్నాయి. 2026 ఆర్థిక సంవత్సరపు తొలి త్రైమాసికంలో క్యూ ఎం ఎస్ ఎం ఏ ఎస్ 54 శాతం ఆదాయ వృద్ధి, 31.65 శాతం లాభాల వృద్ధి సాధించింది. "మా లక్ష్యం పేషెంట్ సర్వీస్ ప్రోగ్రామ్‌లను టెక్నాలజీ ఆధారిత ఎకోసిస్టమ్‌లుగా తీర్చిదిద్దడం. ఇవి రోగులకు కేవలం మద్దతు ఇవ్వడం కాకుండా కొలిచే ఆరోగ్య ఫలితాలను అందించాలి," అని కంపెనీ వ్యవస్థాపకుడు, ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ మహేశ్ మఖిజా తెలిపారు. భారతదేశంలో దీర్ఘకాలిక చికిత్సలో మందులు మాత్రమే కాకుండా విద్య, కౌన్సెలింగ్, జీవనశైలి మార్పులు, థెరపీ అనుసరణ ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ లోటును భర్తీ చేస్తూ క్యూ ఎం ఎస్ ఎం ఏ ఎస్ పేషెంట్ సర్వీస్ ప్రోగ్రామ్‌లు రోగనిర్వహణ నుండి ఆరోగ్య శక్తివంతం వైపు దృష్టి మళ్లిస్తున్నాయి. రాబోయే రోజుల్లో డిజిటల్ హెల్త్, కృత్రిమ మేధస్సు, తక్షణ మానిటరింగ్, డేటా విశ్లేషణ ఆధారంగా పి ఎస్ పి లను మరింత విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు కంపెనీ వెల్లడించింది.

## పిల్లల భద్రత కోసం కొత్త డిజిటల్ సాధనం విడుదల చేసిన పేరెంట్‌వర్స్

ParentVerse

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : పిల్లల భద్రత, తల్లిదండ్రుల శక్తివంతత దిశగా దేశంలోనే కొత్త దిశగా అడుగులు వేస్తూ ఆధునిక డిజిటల్ ప్లాట్‌ఫామ్ పేరెంట్‌వర్స్ తమ తాజా సాధనం ప్లేబుక్‌ను ఆవిష్కరించింది. ప్రతి కుటుంబానికి అవసరమైన ఈ వినూత్న యాప్ పిల్లల ముఖ్యంగా అమ్మాయిలభద్రత, ఆత్మవిశ్వాసం, సైబర్ ప్రపంచంలో రక్షణపై ప్రత్యేక దృష్టి సారించి రూపొందించబడింది.

నిపుణుల సలహాలతో రూపొందిన ఈ ప్లేబుక్‌లో తల్లిదండ్రులు ఎదుర్కొనే భావోద్వేగ, డిజిటల్ సవాళ్లను అధిగమించేందుకు అవసరమైన మార్గదర్శకాలు ఉన్నాయి. శరీర తత్వ మార్పులు, చిన్న వయసులో వచ్చే యౌవనం, సైబర్‌బుల్లీయింగ్, సోషల్ మీడియా వినియోగం వంటి సున్నితమైన అంశాలను సానుభూతితో, స్పష్టతతో వివరించడం దీని ప్రత్యేకత. నేటి డిజిటల్ యుగంలో పిల్లలు తల్లిదండ్రుల కన్నా ఎక్కువగా స్క్రీన్‌లతో మమేకమవుతున్న వేళ, కుటుంబాలు ఒక పెద్ద సవాల్‌ను ఎదుర్కొంటున్నాయి. దీనికి సమాధానంగా పేరెంట్‌వర్స్ ప్లాట్‌ఫామ్ తల్లిదండ్రులను సమాచారం కలిగిన వారిగా, భాగస్వాములుగా, పిల్లల డిజిటల్ ప్రయాణంపై నియంత్రణ కలిగిన వారిగా నిలబెట్టే సాధనంగా వస్తోంది.

ప్లేబుక్ ద్వారా వయస్సుకు తగిన మార్గదర్శనం, శారీరక మార్పులపై చర్చలకు సహకారం, సైబర్‌బుల్లీయింగ్ నివారణ, ఆత్మవిశ్వాస పెంపు, సోషల్ మీడియాను సురక్షితంగా వాడే పద్ధతులు వంటి అంశాలు అందుబాటులోకి రానున్నాయి. ప్రత్యేకంగా యౌవన దశలో ఒంటరితనం అనుభవించే పిల్లలకు ఇది మార్గనిర్దేశం చేస్తుంది. "ఈ డిజిటల్ ప్రపంచంలో పేరెంటింగ్ అనేది నియంత్రణ గురించికాదు, కనెక్షన్ గురించే. అందుకోసమే పేరెంట్‌వర్స్ రూపుదిద్దుకుంది," అని సంస్థ స్థాపకుడు, సీఈఓ అభినవ్ రావు కె అన్నారు. పేరెంట్‌వర్స్ ఒక యాప్ మాత్రమే కాకుండా, కుటుంబాలను మళ్లీ భద్రత, బంధం, నమ్మకం వైపు మలిచే ఉద్యమమని నిర్వాహకులు తెలిపారు. తండ్రి తన కుమారుడి డిజిటల్ అలవాట్లను గమనించడం కావచ్చు, తల్లి తన కుమార్తెను సోషల్ మీడియాలో ధైర్యంగా నడిపించడం కావచ్చు ప్రతి తల్లిదండ్రి, ప్రతి పిల్ల, ప్రతి కుటుంబానికి తోడుగా నిలిచేది పేరెంట్‌వర్స్ అని పేర్కొన్నారు.

## సైబర్ సెక్యూరిటీ 'చాయ్ పే చర్చా' విషయమవ్వాలి: రక్షిత్ టాండన్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: "సైబర్ సెక్యూరిటీ ప్రతి ఇంట్లో చర్చ కావాలనీ, బాధితుల్లో ఎక్కువగా చదువుకున్న వారే ఉన్నారనీ ఈ విషయం పై అవగాహన లేకపోవడమే ఇందుకు ప్రధాన కారణమని అన్నారు. ఏదైనా క్లిక్ చేయడానికి, డబ్బు చెల్లించడానికి ముందు కామన్ సెన్స్ వాడాలి" అని ప్రముఖ సైబర్ నిపుణుడు రక్షిత్ టాండన్ అన్నారు. ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో హాక్ ప్రూఫ్ - స్టే సేఫ్ ఆన్ లైన్ పేరుతో బుధవారం నెక్లెస్ రోడ్‌లోని పార్క్ హోటల్‌లో సైబర్ అవగాహన కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ చైర్‌పర్సన్ ప్రభిబా కుందా మాట్లాడుతూ, "ప్రతి 39 సెకన్లకోసారి సైబర్ దాడి జరుగుతోంది. బలహీన పాస్‌వర్డ్‌లు, నిర్లక్ష్యం, తప్పు లింక్ క్లిక్స్ పెద్ద ముప్పుగా మారాయి" అన్నారు. %ు+జూదీ%. టి.జి. సి .ఎస్.బి. డైరెక్టర్ శిఖా గోయల్ మాట్లాడుతూ, బాధితులు మోసాన్ని గమనించిన వెంటనే "గోల్డెన్ అవర్"లో 1930 సైబర్ హెల్ప్‌లైన్కు కాల్ చేయాలని సూచించారు. తెలంగాణ పోలీసులు ఇప్పటికే వేల సిమ్‌లు, %ఖ=ా%లు, %×వీజు×%లను బ్లాక్ చేసి, గత సంవత్సరం ?292 కోట్లు బాధితులకు తిరిగి చెల్లించారని తెలిపారు. రక్షిత్ టాండన్ మాట్లాడుతూ, "డేటా ఒక ఆయుధం. దానిని సేకరించి దుర్వినియోగం చేస్తే వ్యక్తులకే కాకుండా దేశాలకూ ప్రమాదం కలుగుతుంది" అన్నారు.

## వైట్‌ఓక్ క్యాపిటల్ ఫ్లెక్సీ క్యాప్ ఫండ్ వార్షికోత్సవం

WHITE OAK CAPITAL MANAGEMENT

అమీర్ పేట,మేజర్ న్యూస్: వైట్‌ఓక్ క్యాపిటల్ తన తొలి నిధి అయిన వైట్‌ఓక్ క్యాపిటల్ ఫ్లెక్సీ క్యాప్ ఫండ్ మూడు సంవత్సరాల వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. ఆగస్టు 2022లో ప్రారంభమైన ఈ ఫండ్ నేడు 28 రాష్ట్రాలు,8 కేంద్రపాలిత ప్రాంతాలలో 1.44 లక్షల మంది పెట్టుబడిదారులతో రూ.5,574 కోట్ల ఆస్తుల నిర్వహణ (ఏయుఎం)ను కలిగి ఉంది. గత మూడు సంవత్సరాల్లో ఫండ్ 19.6శాతం కాంపౌండ్ వార్షిక వృద్ధి రేటుతో దాని బెంచ్‌మార్క్ అయిన బీఎస్ఈ 500 టీఆర్ ను అధిగమించి బలమైన పనితీరును కనబరిచింది. ఈ విజయం తమ స్థిరమైన పెట్టుబడి విధానానికి, పెట్టుబడిదారుల విశ్వాసానికి నిదర్శనమని వైట్‌ఓక్ క్యాపిటల్ ఏఎంసీ సీఈఓ ఆశిష్ సోమైయా తెలిపారు. ఈ ఫండ్ హౌస్ ఇప్పుడు 19 పథకాలను నిర్వహిస్తుండగా,జూలై 31, 2025 నాటికి రూ.24,000 కోట్లకు పైగా ఆస్తులను నిర్వహిస్తోందన్నారు. ఫండ్ విజయం వెనుక అధిక-నాణ్యత స్టాక్ ఎంపిక, క్రమశిక్షణతో కూడిన అమలు,రిస్క్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి సారించిన పెట్టుబడి తత్వశాస్త్రం ఉందని వైట్‌ఓక్ క్యాపిటల్ ఏఎంసీ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్ రమేష్ మంత్రి పేర్కొన్నారు. తమ బృందం ఆటో,ఫార్మా,ఏఐ వంటి రంగాలపై దృష్టి పెట్టిందని ఆయన వివరించారు. ఈ ఫ్లెక్సీ క్యాప్ ఫండ్‌తో పాటు,మిడ్ క్యాప్,ఈఎల్ఎస్-ఎస్,లార్జ్ క్యాప్ ఫండ్‌లు కూడా త్వరలో మూడు సంవత్సరాల మైలురాయిని చేరుకోనున్నాయని వెల్లడించారు.

## కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకోసం కృషి చేయాలి

- ఏఐసీసీ సెక్రటరీ పెరుమాళ్ విశ్వనాథన్ పిలుపు
- పాదయాత్రలో చేసిన బాబా ఫసియుద్దీన్, బండ్రు శోభారాణి, హబీబా సుల్తానా





బోరబండ, మేజర్‌న్యూస్ : జూబ్లిహిల్స్ నియోజకవర్గానికి త్వరలో జరగనున్న ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకోసం కాంగ్రెస్ శ్రేణులంతా శ్రమించి సత్తా చాటాలని ఏఐసీసీ సెక్రటరీ మరియు ఇన్‌చార్జి పెరుమాళ్ విశ్వనాథన్ బోరబండ డివిజన్‌లోని పలు బస్తీలలో తిరుగుతూ బూత్ స్థాయి నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి, వాళ్ల వివరాలు తెలుసుకుంటూ బోరబండ డివిజన్‌లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను మరియు సమస్యలను కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ మరియు తెలంగాణ రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ బండ్రు శోభారాణి, సీనియర్ కాంగ్రెస్ మహిళా నాయకురాలు హబీబా సుల్తానాతో కలిసి బోరబండ డివిజన్‌లోని అంబేద్కర్ నగర్, అజామ్ నగర్, పెద్దమ్మ నగర్ శిల్పినగర్, ప్రభుత్వ స్కూల్ పలు ప్రాంతాల్లో పాదయాత్ర చేసారు. అనంతరం బూత్ కమిటీ సభ్యులకు కాంగ్రెస్ కార్యకర్తలకు రాబోయే ఉప ఎన్నికల సందర్భంగా పలు సూచనలు చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, ఆరు గ్యారంటీ పథకాల వల్ల పొందుతున్న ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు అశోక్, నగర నాయకుడు కాసుల మహేష్, యూసుఫ్, రవీందర్, చెన్నయ్య, సత్యనారాయణ, వలి, కవిత, లక్ష్మి, మున్ని, మహబూబ్, బీ. మున్నా, పాషా, రవీందర్ నాయక్, రేణుకమ్మ, అన్వర్, ఆనంద్, రవీందర్, తిరుపతమ్మ, అలవేలు, పద్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం బోరబండ బస్‌స్టాప్ వద్ద గణనాధుని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని, అనంతరం అన్న దాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పలు వినాయక మండపాలను సందర్శించిన కె.యం.ప్రతాప్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని మాణిక్య నగర్, వీరస్వామి నగర్, సంక్షేమ సంఘం వారు, కుత్బుల్లాపూర్ గ్రామం లోని మూడుగుళ్ల దేవస్థాన కమిటీ వారు నెలకొల్పిన వినాయక మండపాల వద్ద రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ విచ్చేసి, శ్రీ విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ బస్తీలలో కాలనీలలో కులమతాలకు అతీతంగా, అందరూ కలిసిమెలిసి జరుపుకునే పండుగ వినాయక చవితి అని అన్నారు. శ్రీ విఘ్నేశ్వరుడు కుత్బుల్లాపూర్ నియోజక ప్రజలందరినీ చల్లగా చూడాలని వేడుకున్ననన్నారు. ఈ కార్యక్రమంలో మాణిక్య నగర్ సంక్షేమ సంఘం సభ్యులు, వీరస్వామి నగర్ సంక్షేమ సంఘం సభ్యులు, మూడు గుళ్ళ దేవస్థాన కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.